PDF Compressor Free Version

Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03 నెల్లూరు, 08.11.2013, శుక్రవారం సంపుటి : 33 సంచిక : 23 పేజీలు : 16, వెల : ₹ 4


ISO 9001-2008
Dr. A.Swaroop Kumar Reddy, M.D.S.,
Professor - Department of Conservative Dentistry
Specialist - Cosmetic, Lasers & Implant Dentistry
CARE SUPER SPECIALITY DENTAL HOSPITAL
16-1/72, Pogathota, Nellore -524 001, (A.P.)
Ph: 0861-2303300, 6555555
Reimbursement Facility For
State Government, APSPDCL & SHAR Employees

# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి www.lawyerteluguweekly.com

## గజిబిజి గందరగోళం

- విభజన చిక్కుముడి విప్పడం కష్టమే
- పాపాన్ని అన్ని పార్టీలకు అంటగట్టే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్
- ఎన్నికలదాకా ఇక కాలయాపనే!




**ఒక తప్పును సరిదిద్దుకోవడానికి మరో తప్పు... వాటిని సరిదిద్దుకోవడానికి మరికొన్ని తప్పులు... ఇవన్నీ కలిసి తప్పులకుప్పయ్యాయి. రాష్ట్ర విభజన విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం తీరు ఇలాగేవుంది.**

తెలుగుజాతిని చీల్చడం ద్వారా ఏదో ప్రయోజనాన్ని ఆశించారు. కాని ఇక్కడ ఇంకేదో జరుగుతుంది. కాంగ్రెస్ అనుకున్నదొకటయితే ఇక్కడ అవుతున్నది మరొకటి. రాష్ట్ర విభజన అనే పద్మవ్యూహాన్ని పన్నారు. దీంట్లో తల దూర్చారు. ఇప్పుడు ఆ తలను బయటకు తీసుకోలేక చస్తున్నారు. ఈ పాపంలో తాము ఒక్కరిమే ఎందుకు భాగస్వాములం కావాలన్న ఉద్దేశ్యంతో తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా మిగిలిన పార్టీలను కూడా విభజన పాపంలో పావులుగా మార్చేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం శ్రీకారం చుట్టింది. ఈ పరంపరలో భాగమే జీఓఎంకు అభిప్రాయ నివేదికలు పంపడం. అఖిలపక్ష భేటీ నిర్వహించాలనుకోవడం.

రాష్ట్ర విభజన ప్రక్రియనే కాంగ్రెస్ గందరగోళం చేసిపెట్టింది. విభజన నిర్ణయాన్ని కాంగ్రెస్ చిత్తశుద్ధితో తీసుకోలేదు. పక్కా స్వార్థంతో తీసుకుంది. కాబట్టే అది ఏడ్చినట్లు తగలబడింది. కాంగ్రెస్ నిర్వాకం వల్ల సీమాంధ్రలోని 13జిల్లాల్లో రెండు నెలలపాటు తగలబడ్డాయి. విభజన నిర్ణయం తర్వాత కాంగ్రెస్ నాయకుల వ్యవహారశైలి వివాదాస్పదమయ్యింది. సున్నితంగా వ్యవహరించాల్సిన సమస్యపై అనాగరికంగా ప్రవర్తించారు. సీమాంధ్రులనైతే భిక్షగాళ్లు మాదిరిగా చూసారు. బంగ్లాదేశ్ నుండి వలసవచ్చిన కాందిశీకులను కూడా గౌరవంగా చూస్తున్నారు. కాని ఈ దేశంలో పుట్టి ఈ దేశమే మాదనుకున్న సీమాంధ్రులకు కాంగ్రెస్‌పార్టీ ఆ గౌరవం కూడా ఇవ్వలేదు. ఏదో తమ సొంత ఆస్తి పంపకం చేస్తున్నట్లుగా ప్రవర్తించింది. కాని రాజ్యాంగ పరిధుల్లోకి పోయేసరికి తెలంగాణపై పీటముడులు పడసాగాయి. విప్పలేనన్ని ముడులుపడ్డాయి. ఆర్టికల్ 371(డి)ని సవరించనిదే విభజనపై ముందుకెళ్లలేని పరిస్థితి వచ్చింది. సీమాంధ్రకు న్యాయం చేసే విభజనపై ముందుకెళ్లాలంటూ బీజేపీ, తెలుగుదేశంలు పట్టుబట్టాయి. అసలు విభజనే వద్దంటూ వైయస్సార్ కాంగ్రెస్ అడ్డం తిరిగింది. బీజేపీ మద్దతు (మిగతా 11వ పేజీలో)

## అంగారక... వస్తున్నా కాచుకో ఇక!




## విశ్వవిహారం

### 'మంగళ'ప్రదం

**ఆకాశం చిన్నబోయింది... అగ్రరాజ్యాలు ఉలిక్కిపడ్డాయి... ప్రపంచం విస్తుపోయింది... అంతరిక్ష ప్రపంచంలో ఓ అద్భుతం ఆవిష్కృతమైంది. నాలుగు దశాబ్దాల క్రితం బుల్లిబుల్లి అడుగులతో అంతరిక్ష ప్రయాణాన్ని ఆరంభించిన భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ(ఇస్రో) ఇప్పుడు వడివడిగా అడుగులు వేస్తూ అనితరసాధ్యమైన విజయాలను అందుకుంటుంది. అంతరిక్ష ప్రయోగాలలో అమెరికా, రష్యా వంటి అగ్రదేశాలకే సవాల్ విసురుతోంది.**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చరిత్రలో 2013నవంబర్ 5వ తేదీ సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన రోజు. ఇస్రోకు పండుగరోజు. 40కోట్ల మీటర్ల మహాప్రస్థానానికి తొలి అడుగువేసినరోజు. తరతరాలుగా మనల్ని భయపెడుతున్న అరుణగ్రహంపై అధ్యయనానికి 'మంగళయాన్' ఉపగ్రహాన్ని విజయవంతంగా పంపినరోజు. నవంబర్5వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 2.30గంటలు. నెల్లూరుజిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ అంతరిక్ష ప్రయోగకేంద్రంలో తీవ్ర ఉత్కంఠ... శాస్త్రవేత్తల్లో టెన్షన్... ఎందుకంటే వాళ్లంతా ఎంతోకాలంగా ఎంతో కష్టపడి చేసిన ప్రయోగానికి ఫలితం కొద్ది నిముషాల్లో రాబోతుంది. ఒక్క షార్‌సెంటర్ లోనే కాదు... భారతదేశంలోని ప్రజలు ఈ అరుదైన క్షణాలను వీక్షించడానికి టీవీల ముందు కూర్చున్నారు. ప్రపంచంలోని పలు దేశాల శాస్త్రవేత్తలు ఈ అద్భుతం గురించి తెలుసుకోవడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సమయం 2.38గంటలకు చేరుకోగా, కౌంట్‌డౌన్ జీరోకు (మిగతా 11వ పేజీలో)



PDF Compressor Free Version



# అందినకాడికి ఆత్మకూరుకే...

## అభివృద్ధి పనులకు నిధులవెల్లువ



2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజన వల్ల ఎవరికీ ఏం జరిగిందోగాని ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు మాత్రం మేలు జరిగింది. గత రాపూరు నియోజకవర్గ ప్రజలకు మాత్రం అన్యాయమే జరిగింది. 1985 నుండి కూడా ఆనం రామనారాయణరెడ్డి రాపూరు నియోజకవర్గం నుండే పోటీ చేస్తూ వచ్చారు. మూడుసార్లు ఇక్కడ నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 1999లో గెలిచినప్పుడు ఆయన ప్రతిపక్ష ఎమ్మెల్యేగా వున్నారు. 2004లో గెలిచాక రాష్ట్ర కేబినెట్‌లో మంత్రిపదవి రావడానికి మూడేళ్ళు పట్టింది. చివరి రెండేళ్లలో మంత్రి పదవి ఇచ్చినా అది సమాచార పౌరసంబంధశాఖ. నిధులు పెద్దగా రావు. 2009 ఎన్నికలప్పటికి నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. రాపూరు నియోజకవర్గం ఎగిరిపోయి ఆ నియోజకవర్గంలోని మండలాలు వెంకటగిరి, సర్వేపల్లి నియోజకవర్గాలలో కలిసాయి. దీంతో ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గానికి మారాల్సివచ్చింది.

ఆనం రావడంతో ఆత్మకూరుకు అదృష్టం పట్టినట్లయ్యింది. 2009లో రెండోసారి వై.యస్. ప్రభుత్వం రాగానే ఆయనకు మున్సిపల్‌శాఖ మంత్రి పదవి వచ్చింది. ఆత్మకూరును మున్సిపాల్టీని చేసాడు. కిరణ్ ముఖ్యమంత్రి అయ్యారు. ఆత్మకూరులో అభివృద్ధి పనులకు నిధులు వరదలాగా పారించారు. ఆత్మకూరు చరిత్రలో అక్కడి ప్రజలు కూడా వూహించనన్ని అభివృద్ధి పనులు తీసుకొచ్చారు.

ఇప్పుడా నిధుల ప్రవాహం ఇంకా పెరిగినట్లు కనిపిస్తుంది. ఓవక్క రాష్ట్ర విభజన, మరోపక్క పదవీ కాలం గడువు సమీపిస్తుండడంతో ఆనం వేగం పెంచాడు. ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఏ పని కావాలంటే ఆ పని మంజూరు చేయిస్తున్నారు. పెండింగ్‌లో వున్న వివిధ పథకాల నిధులను మంజూరు చేయిస్తున్నారు. గ్రామాలలో రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పథకాలు... ప్రజలు ఏమడిగితే వాటికి నిధులు తెస్తున్నారు. ఆత్మకూరుకు ఇలా నిధుల వరద మళ్ళీ మళ్ళీ చూడలేమేమో!

# ప్రమాదాలకు ఎన్నిరూపాలో!

* జాతీయ రహదారిపై భద్రత ప్రశ్నార్థకం
* నిర్లక్ష్యం, అతివేగం, అవగాహన లోపమే శాపం





*మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన వోల్వోబస్సు దగ్ధం దుర్ఘటనతో దేశమే ఉలిక్కిపడింది. ఎవరైనా దుండగులు నిప్పు పెడితే ఇంతవరకు బస్సులు తగలబడడం చూసాముగాని, దానంతట అదే ప్రమాదానికి గురై తగలబడడం, 45మంది ప్రాణాలు నిలువునా దహనం కావడం ప్రజలనే నిశ్చేష్టులను చేసింది. ఈ దుర్ఘటన దెబ్బకు బస్సులెక్కాలంటేనే భయపడే పరిస్థితులొస్తున్నాయి.*

వాస్తవానికి అమెరికా, చైనా, దుబాయ్, జపాన్, ఇంకా పలు దేశాలలో వాహనాలు మనకన్నా వేగంగా పోతుంటాయి. మన రోడ్ల మీద 120కిలోమీటర్లు టాప్ స్పీడ్. కాని ఆ దేశాలలో అది సాధారణ వేగం. అంతకంటే ఎక్కువ వేగంతోనే వాహనాలు దూసుకుపోతుంటాయి. కాని అక్కడికీ ఇక్కడికి తేడా ఏంటంటే డ్రైవింగ్ చేసేవారిలో క్రమశిక్షణ, భయం లేకపోవడం. రహదారుల నిర్వహణ కూడా అధ్వాన్నంగా వుండడం. ఇందులో ప్రభుత్వాన్ని మొదలుకొని డ్రైవర్ల దాకా అందరి తప్పు వుంది.

మన జిల్లాలో తడ నుండి కావలిదాకా వున్న జాతీయరహదారినే పరిశీలిద్దాం. ఈ రహదారిపై నిత్యం ఎన్నో ప్రమాదాలు జరుగుతూనే వున్నాయి. జరిగినరోజు హడావిడి చేయడం, పత్రికలలో కథనాలు రావడం, అధికారులపై విమర్శలు గుప్పించడం... ఆ తర్వాత మరచిపోవడం... ఇది సాధారణంగా జరుగుతున్న పని. కాని ప్రమాదాలు జరక్కుండా నివారించే చర్యలపై ఎవరూ దృష్టిపెట్టడం లేదు. ముఖ్యంగా హైవే మీద పోలీసు తనిఖీలు లేకపోవడంతో వాహనాలను నియంత్రించే పరిస్థితి లేకుండాపోతుంది. ట్రక్కులు, లారీలు నడిపే చాలామంది డ్రైవర్లకు చదువు, సంధ్య వుండదు. స్టీరింగ్ తిప్పడం, బ్రేకు నొక్కడం, గేర్లు వేయడం వచ్చుంటే చాలు. అదే డ్రైవింగ్ అనుకుంటారు. డ్రైవింగ్‌లో ట్రాఫిక్ రూల్స్ పాటించడం ముఖ్యం. కాని చాలామంది డ్రైవర్లు అవి పాటించడం లేదు. రహదారి మీద ఓ పక్కన పోవాల్సి వుండగా, మధ్యలో పోతూ వుంటారు. ఇంకొందరు తమను ఓవర్‌టేక్ చేసే వాహనాలను కూడా గుర్తించకుండా వాహనాన్ని అటూ ఇటూ తిప్పుతుంటారు. మలుపుల వద్ద వేగం తగ్గించకుండా పోతుంటారు కొందరు. హైవే పక్కన కొన్ని ప్రాంతాల్లో రెస్ట్ ఏరియాలను ఏర్పాటు చేసినా లారీలను అక్కడ ఆపరు. ఎక్కడైతే ప్రైవేట్ దాబాలుంటాయో అక్కడే రోడ్డు మీద ఆపేసి దాబాలలోకి పోతుంటారు. అలాగే హైవే మీద లారీ మరమ్మత్తులకు గురైతే కనీసం పక్కకు జరిపే ప్రయత్నం కూడా చేయకుండా అక్కడే నిలుపుతారు. ఇలా రోడ్ల మీద నిలబెట్టిన లారీలను వెనుకనుండి వచ్చే వాహనాలు ఢీకొట్టే ప్రమాదాలే ఎక్కువగా నమోదవుతుండడం చూస్తున్నాం. హైవే మీద ఇలా అడ్డదిడ్డంగా నిలిపే వాహనాలను సీజ్ చేయడం, భారీగా జరిమానాలు విధించడం చేస్తుంటే ఇలాంటి నిర్లక్ష్యం మూలంగా జరుగుతున్న ప్రమాదాలను కొంతవరకు ఆపవచ్చు. హైవే పక్కన మద్యం అమ్మకాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. అవగాహన లేని వాళ్ళు, భారీ వాహనాలను అదుపు చేయలేనివాళ్ళు వాహనాలను నడపడం ప్రమాదాలకు దారితీస్తుంది. జాతీయ రహదారి డివైడర్లపైనున్న గడ్డి కోసం వస్తున్న పశువులు కూడా ప్రమాదానికి కారణమవుతున్నాయి. హైవే మీద ఆటోలు, ద్విచక్ర వాహనాలను నియంత్రించాల్సి వుంది.

అందమైన రోడ్లు వేసుకుంటూనే సరికాదు, వాటిని ఉపయోగించుకోవాలి. రహదారులను సుఖవంతమైన ప్రయాణానికి అనువుగా చేసుకోవాలేగాని వాటిని రక్తసిక్తం చేయకూడదు.

## ఎన్నికలు ఏం జరుగుతాయో?

రాష్ట్రంలో మున్సిపల్, జడ్పీ ఎన్నికలు జరపాలని ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి భావిస్తున్నారు. కాని ఎన్నికలు జరిగే వాతావరణం, జరిపే పరిస్థితులు రాష్ట్రంలో లేవు. రాష్ట్ర విభజన నిర్ణయంతో రాష్ట్రం పూర్తిగా తగలబడిపోయింది. ప్రజలకు ఎన్నికల మూడ్ కూడా లేదు. అదీగాక స్థానిక ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ తుడిచిపెట్టుకు పోతుంది తప్పితే అదనంగా వచ్చేదేమీ వుండదు. మరి ఇలాంటి వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు కాంగ్రెస్ సాహసిస్తుందా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

స్థానిక సంస్థలను కాంగ్రెస్ ఎంతగా నిర్వీర్యం చేస్తుందనేదానికి బోసిగా వున్న కార్పొరేషన్, జడ్పీ, మున్సిపల్, మండల కార్యాలయాలే ఉదాహరణ. జిల్లాలో నెల్లూరు కార్పొరేషన్, కావలి, గూడూరు, వెంకటగిరి, ఆత్మకూరు, సూళ్లూరుపేట మున్సిపాల్టీలున్నాయి. వీటిలో ఆత్మకూరు, సూళ్లూరుపేటలు కొత్తగా ఏర్పడ్డాయి. ఒక్కసారి కూడా ఎన్నికలు జరగలేదు. నెల్లూరు నగరపాలక సంస్థలో, మిగతా 5మున్సిపాల్టీలలో ప్రత్యేకాధికారుల పాలనేవుంది. మూడేళ్లుగా ఎన్నికలు వాయిదా పడుతూనే వస్తున్నాయి. స్థానిక సంస్థలలో పాలకవర్గాలు లేకపోవడంతో పాలన కూడా గాడితప్పింది. అధికారులపై పర్యవేక్షణ కొరవడింది. వీధుల్లో చెత్తఎత్తే పనులకు కూడా అధికారులపైనే ఆధారపడాల్సి వస్తుంది.

ఇంతకు ముందు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు స్థానికంగా కనిపిస్తుంటే ప్రజలు తమ సమస్యలను వారికెళ్లి చెప్పుకునే వాళ్లు. కాని ఇప్పుడు ఏ అధికారికి చెప్పుకోవాలో కూడా దిక్కుతెలియని స్థితి వుంది. మొత్తానికి ఎన్నికలు జరపకుండా స్థానిక సంస్థలను చచ్చుపడేలా చేసింది ఈ ప్రభుత్వం.






పార్లమెంటు...

# అభ్యర్థి వేటలో దేశం



**వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో అభ్యర్థులు ఎక్కువై కొట్టుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు కానరాక కాంగ్రెస్ వాళ్ళు తలలు పట్టుకుంటున్నారు. తెలుగుదేశం వాళ్ళ పరిస్థితి మాత్రం ఈ రెండింటికీ మధ్యస్థంగా వుంది. వాళ్ల పరిస్థితి వైకాపా అంత ఘనంగా లేదు, కాంగ్రెస్‌లాగా హీనంగా లేదు.**

జిల్లాలో 10అసెంబ్లీలకు ఎలాగోలా అభ్యర్థులను వెదికిపెట్టగలరు. కాని నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి ఎవరనేదే వారికి ప్రశ్నగా మారుతుంది. ఒకరకంగా నెల్లూరు లోక్‌సభ సీటును ఎస్సీ రిజర్వుడ్ నుండి జనరల్‌లోకి మార్చి ఆ పార్టీకి సమస్యలు సృష్టించినట్లయ్యింది. రిజర్వుడ్‌లో వున్నప్పుడు డబ్బుతో సమస్య లేకుండా అభ్యర్థుల ఎంపిక జరిగేది. కాని జనరల్‌గా మారాక కోట్లు ఖర్చుపెట్టగల నాయకులనే బ్రతిమలాడి పోటీకి దించాల్సి వస్తుంది. 2009లో వంటేరు వేణుగోపాలరెడ్డి అయిష్టంగానే ఇక్కడ నుండి పోటీ చేసి ఓడిపోయారు. ఎంపీగా మేకపాటి రాజమోహన్‌రెడ్డి చేసిన రాజీనామాతో నెల్లూరు లోక్‌సభకు ఉపఎన్నికలు రావడం తెలిసిందే! అప్పుడు తెలుగుదేశం అభ్యర్థిగా నిలబడడానికి ఎవరూ ముందుకు రాని పరిస్థితుల్లో మళ్ళీ వంటేరునే ఒత్తిడి తెచ్చి బరిలోదించారు. ఉపఎన్నికల్లో అయితే తెలుగుదేశంకు డిపాజిట్ కూడా దక్కలేదు. తర్వాత వంటేరు తెలుగుదేశం నుండి దూరంగా వెళ్లారు.

వచ్చే ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేయడానికి వంటేరు కూడా లేదు. ప్రస్తుతం పార్టీలో వున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీద మస్తాన్‌రావులు చేయాలి. కాని వాళ్లకూ ఇష్టం లేదు. వాళ్ల అసెంబ్లీ మీదే దృష్టి పెడుతున్నారు. అదీగాక లోక్‌సభకు పోటీ చేయాలంటే ఆర్థికంగా బలిసినవాళ్లే కావాలి. పార్టీలో ప్రస్తుతం అంత మాత్రపు వాళ్లెవరూ లేరు. అందుకే బయట నుండి వచ్చే వాళ్ళ కోసం ఎదురుచూస్తున్నట్లుగా తెలుస్తుంది.

# వాకాటికి ఘనస్వాగతం



స్వగ్రామంలో వాకాటి విజయకుమార్‌రెడ్డికి బ్రహ్మరథం పడుతున్న కార్యకర్తలు

వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన వాకాటి విజయకుమార్‌రెడ్డికి ఈ నెల 4వ తేదీన ముత్తుకూరు మండలంలోని తన సొంత ఊరు జంగాలకండ్రికలో ఘనస్వాగతం లభించింది. పెద్దఎత్తున గ్రామస్థులు, వైకాపా కార్యకర్తలు, వై.యస్. జగన్ అభిమానులు తరలివచ్చి ఆయనను పూలవర్షంలో ముంచెత్తారు. గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి వాకాటి విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని సమైక్యంగా వుంచగల సత్తా జగన్మోహన్‌రెడ్డికే ఉందన్నారు. దివంగత మహానేత వై.యస్.రాజశేఖరరెడ్డి ఆశయాలు నెరవేరాలంటే జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలన్నారు. జగన్‌తోనే ఈ రాష్ట్రంలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిల సహకారంతోనే తనకు ఈ పదవి వచ్చిందన్నారు. పార్టీలో యువశక్తికి ప్రాధాన్యత వుందని, పార్టీవైపు యువతను ఆకర్షించేలా భవిష్యత్ కార్యక్రమాలకు శ్రీకారం చుడతామన్నారు.

# నెల్లూరు జేసీస్‌కు జోన్ అవార్డ్స్



పురంధేశ్వరి నుండి అవార్డును స్వీకరిస్తున్న తవ్వా శ్రీనివాసులు

ఇటీవల విశాఖపట్నంలో జరిగిన జేసీస్ జోన్ కాన్ఫరెన్స్‌లో జేసీఐ-నెల్లూరుటౌన్‌కు 'యుఎన్ ఎండిజి', అవుట్‌స్టాండింగ్ జేసీ రైట్ ఛైర్‌పర్సన్ విన్నర్ అవార్డులు దక్కాయి. 2013వ సంవత్సరంలో పదవతరగతి విద్యార్థులకు అందించిన అల్పాహార పథకానికి గాను ఈ అవార్డులు వచ్చాయి. జోన్‌స్థాయిలో ప్రథమస్థానం పొందిన జేసీరైట్ ఛైర్‌పర్సన్ గుండ్లపల్లి సహన తరపున జేసీస్ ఛైర్మెన్ తవ్వా శ్రీనివాసులు కేంద్రమంత్రి పురంధేశ్వరీ చేతులమీదుగా ఈ అవార్డునందుకున్నారు. అవుట్‌స్టాండింగ్ జేసీరైట్ ఛైర్‌పర్సన్ విన్నర్ అవార్డును తవ్వా యోగవల్లి అందుకున్నారు.

# నెల్లూరులో గుంటూరు రేంజ్ ఐజీ

గుంటూరు రేంజ్ ఐజీ సునీల్‌కుమార్ మంగళవారం రాత్రి నెల్లూరు వచ్చారు. నెల్లూరు జిల్లా శ్రీహరికోట షార్ కేంద్రంలో పిఎస్‌ఎల్‌వీ-సి25 రాకెట్ ప్రయోగం సందర్భంగా అక్కడికెళ్ళిన ఐజీ తిరుగు ప్రయాణంలో మంగళవారం రాత్రి 7గంటల సమయంలో నెల్లూరు చేరుకున్నారు. పోలీసు అతిథి గృహంలో కొద్ది సేపు విశ్రాంతి తీసుకున్నారు. జిల్లా ఎస్పీ పివీఎస్ రామకృష్ణ ఐజీతో పాటే ఉన్నారు. ఈ సందర్భంగా ఏఆర్ ఏఎస్పీ ఐఆర్ఎస్ మూర్తి, డిఎస్పీలు వెంకటనాథ్‌రెడ్డి, బాలవెంకటేశ్వరరావు, ఐజీని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.


## థామస్ కుక్స్ హాలిడే పై హాలిడే
### ఉచితం

అందరికీ యూరోప్ (7రోజుల్లో)
విజిట్ ఫ్రాన్స్, జెర్మనీ, స్విట్జర్లాండ్

ఉచితం 5 రోజులు ఇటాలియనఫేస్టా యొక్క టూర్(రోమ్, వాటికన్ సిటీ, పిస, ఫ్లోరెన్స్, వెనిస్) ప్రతీ జంటకు 10,000/- క్యాష్ డిస్కౌంట్‌తో పాటు

### ఫ్యూషన్ యూరోప్ (11రోజులు)
విజిట్: పారిస్, లుసెర్న్, ఏంజెల్‌బర్గ్, పిస, ఫ్లోరెన్స్, రోమ్, వాటికన్‌సిటీ, వెనిస్, ఇన్స్‌బ్రక్, మునిచ్.

ఉచితం 3 రోజులు లండన్ టూర్‌తో పాటు ప్రతీ జంటకు రూ.30,000/- క్యాష్ తగ్గింపు

### యూరోప్ యొక్క గ్రాండ్ బార్గెయిన్ టూర్ (15రోజులు)
విజిట్: లండన్, పారిస్, బ్రుసెల్స్, యామ్‌స్టర్‌డాం, కొలోన్, టిసిలాండ్, హీడెల్‌బెర్గ్, బ్లాక్‌ఫారెస్ట్, షాఫహౌసెన్, జూరిచ్, లుసెర్న్, ఎంజెల్‌బెర్గ్, ఇన్స్‌బ్రక్, వాటెన్స్, వెనిస్, ఫ్లోరెన్స్, పిస, రోమ్, వాటికన్‌సిటీ.

ఉచితం 8 రోజులు మెడిటెరానియన్ క్రూయిజ్ ప్రతీ జంటకు 20,000/-క్యాష్ డిస్కౌంట్

### యూరోపియన్ ఎక్స్‌ట్రావాంజా(15రోజులు)
విజిట్: రోమ్, వాటికన్‌సిటీ, పిస, ఫ్లోరెన్స్, వెనిస్, ఇన్స్‌బ్రక్, వాటెన్స్, లుసెర్న్, ఎంజెల్‌బెర్గ్, ఇంటర్‌లేకెన్, షాఫహౌసెన్, బ్లాక్‌ఫారెస్ట్, హీడెల్‌బెర్గ్, రిసెలాండ్, కొలోన్, బ్రుసెల్స్, యామ్‌స్టర్‌డాం, దహాగ్, పారిస్, లండన్.

ఉచితం 8 రోజులు సింగపూర్, మలేషియా మరియు థాయిలాండ్ సూపర్ స్టార్ లిబ్రా క్రూయిస్‌లో టూర్‌తో పాటుప్రతీ జంటకు 60,000/- క్యాష్ తగ్గింపు లేదా 9రోజుల టర్కిష్ డిలైట్స్‌తో పాటు ప్రతీ జంటకు 40,000/- క్యాష్ తగ్గింపు.

తెలుగు గైడ్ల సారధ్యంలో ప్రారంభ ధర @ 89,750/-

Limited period offer.
Contact: Mr.P.Gopal Krishna
M/s Sri Sai International travels
Nellore - 524001.
0861 - 2328678, 2349052.
Cell: 98480 53078.
email: higopal2000@yahoo.com

Thomas Cook Travel Smooth thomascook.in

Holidays • Business Travel • Foreign Exchange • Visas • Insurance




ఈ నెల 3వ తేదీన నెల్లూరు కొండాయపాలెంగేటు వద్ద గల క్యాప్ ప్రాజెక్ట్ కార్యాలయంలో చిన్నారులతో కలిసి దీపావళి సంబరాలు జరుపుకుంటున్న జిల్లా ఎస్పీ పి.వి.యస్.రామకృష్ణ దంపతులు


## అశ్రునివాళి



## వేమిరెడ్డి శ్యామలమ్మ

నిర్యాణము - నవంబర్ 1, 2013


అమృతమూర్తికి అశ్రునివాళి.



తుంగా రాజగోపాలరెడ్డి చారిటబుల్ ట్రస్ట్
నెల్లూరు.

PDF Compressor Free Version






## విభజన బాధాకరం

మన రాష్ట్రం విడిపోతుందంటే సమైక్యవాదులందరికీ బాధాకరమైన విషయమే ఎందుకంటే నాకు తెలిసిన ఒక విషయము తెలియచేస్తాను. దీనివల్ల కలిసి వుంటే మన రాష్ట్రం మరెంతగానో అభివృద్ధి పదంలో నడుస్తుందని ఖచ్చితంగా చెప్పవచ్చు.

A అనేది తెలంగాణ అయితే Aని Aతో హెచ్చిస్తే $A^2$ అవుతుంది. అలాగే B అనేది సీమాంధ్ర అయితే Bని Bతో హెచ్చిస్తే $B^2$ మాత్రమే అవుతుంది. మరి A+Bగా వుంటే A+Bని A+Bతో హెచ్చిస్తే $A^2+B^2+2AB$గా పెరిగింది (అభివృద్ధి చెందింది) అంటే (కలిసి వుండటం) ఎంత బలవత్తరమైనదో తెలుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ని విడగొట్టడంతో రాష్ట్రానికే కాదు భారత దేశానికే చెడుకాలం దాపురించింది అని చెప్పకనే చెప్పవచ్చు. కనుక స్వార్థపూరిత, కుటిల రాజకీయ నాయకులు తమ పంతాలు పట్టింపులు ప్రక్కనపెట్టి రాష్ట్రాన్ని సమైక్యంగా వుంచండి.

అన్నదాత దయాకరరావు,
నెల్లూరు.

## ఆ మాటకు 16నెలలా?

కాంగ్రెస్ హైకమాండు సమన్యాయం పాటించకుండా తెలంగాణ ప్రక్రియ ఇదిగో అని తెలంగాణ వారిని ఊరిస్తూ సీమాంధ్ర వారిని భయ పెట్టూ ఉండటం సహించలేక జగన్ ఎంపీ పదవికి రాజీనామా చేశారు. అంతటి ప్రజాభిమానం చూరగొన్న నాయకుణ్ణి పంజరంలో చిలుక 16 నెలలు జగన్‌ను ఉంచడానికి కారణమైంది. షరత్తులతో కూడిన బెయిలు ఏనాడో ఇచ్చుంటే బాగుండేది.

కురుగూరు రంగనాథం,
నెల్లూరు.

## ఇస్రోకు అభినందనలు

ఈ నెల 5వ తేదీన జరిగిన మార్స్‌మిషన్ ప్రయోగం విజయవంతం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేస్తున్నాం. ఇలాగే భారత్ అగ్రదేశాలకు ధీటుగా ముందుకెళ్ళి అంగారకగ్రహంపై రోవర్‌ను దించాలని ఆశిస్తున్నాం.

దామరమడుగు శంకర్,
సూళ్లూరుపేట.

## 'ప్రభా'తం

అగ్గిపుల్ల, కుక్కపిల్ల, సబ్బుబిళ్ల... కవితకు కాదేదీ అనర్హం అన్నారు శ్రీశ్రీ. రాజకీయాలు కూడా ఈ బాపతే! బ్రతికి వున్నోళ్లనే కాదు, చచ్చి స్వర్గానవున్న మహానుభావులను కూడా ఈ రాజకీయాలు వదిలిపెట్టవు. దైవలోకాలలో కూడా వారిని మనశ్శాంతితో ఉండనివ్వవు.

భారత్ అంటేనే వారసత్వ రాజకీయాలకు పెట్టింది పేరు. కూలీ కొడుకు కూలీగానే వుండాలి, రైతు కొడుకు రైతుగానే మారాలి, డాక్టర్ కొడుకు డాక్టర్‌గా, యాక్టర్ కొడుకు యాక్టర్‌గా, లీడర్ కొడుకు లీడర్‌గా పరిణమించే వారసత్వపోకడలకు దేశంలో ఇంకా కాలం చెల్లలేదు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకోవడం, మా తాతలు నేతులు తాగారు, మా మూతులు వాసన చూడండని చెప్పడం ఇక్కడి రాజకీయాల లక్షణం. ఫలానా కుటుంబం నుండే ప్రధాని రావాలి, ఫలానా కుటుంబీకులే ముఖ్యమంత్రి కావాలి అనే రాజకీయ దుస్సంప్రదాయం నుండి దేశం ఇప్పటిప్పట్లో బయట పడే అవకాశాలే లేవు. చనిపోయిన మహానేతల వారసత్వం కోసం నేటి రాజకీయ పార్టీలు ఏ విధంగా కొట్లాడుకుంటున్నాయో చూస్తే సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తుంది.

ఈమధ్య కాంగ్రెస్, బీజేపీ పార్టీల మధ్య ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ వారసత్వ పోరు పెరిగింది. పటేల్ వారసత్వంకోసం రెండు పార్టీలు పెనుగులాడుతున్నాయి. భారతదేశ తొలి ఉపప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ గుజరాతీయుడు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 564 సంస్థానాలను దేశంలో విలీనం చేసిన ధీశాలి పటేల్. ఈమధ్య ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహాన్ని గుజరాత్‌లో ప్రతిష్టించడానికి నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయడం జరిగింది. నరేంద్ర మోడీకి సర్దార్‌పై అకస్మాత్తుగా అంత ప్రేమెందుకొచ్చింది. ఆయన కాంగ్రెస్ మనిషి, ఆ పార్టీ నేతగానే ఉపప్రధాని అయ్యాడు అనేది చాలామంది ప్రశ్న. తమ సొంత రాష్ట్రం వాడనే ప్రేమే అయితే మరి ప్రపంచమంతా చేతులెత్తి నమస్కరించే మహాత్మా గాంధీ కూడా ఆ రాష్ట్రానికి చెందినవాడే! మరి ఎత్తైన గాంధీ విగ్రహాన్ని ఎందుకు పెట్టడం లేదు. గాంధీ బ్రాండ్‌ను కాంగ్రెస్ ఎప్పుడో కాజేసింది. నెహ్రూ కుటుంబం గాంధీ పేరును తగిలించేసుకుని, ఆ బ్రాండ్‌తోనే ఇప్పటిదాకా రాజకీయాలలో మనగలుగుతుంది. కాబట్టి బీజేపీ వాళ్లకు గాంధీ బ్రాండ్ అవసరం లేదు. కాంగ్రెస్‌వాళ్లు నిర్లక్ష్యం చేసిన సర్దార్ బ్రాండ్ కావాలి. అదే నరేంద్రమోడీ చేసాడు. సర్దార్ ఈ దేశ తొలి ప్రధాని అయ్యుంటే ఈ దేశ చరిత్ర ఇంకో విధంగా వుండేదంటూ ఆయన గాంధీ కుటుంబీకుల పాలనే ప్రశ్నించారు. దేశ చరిత్రను ఎవరూ మార్చలేరు. జరిగిపోయిందానిని మార్చే శక్తి కూడా ఎవరికీ లేదు. 67ఏళ్ల వెనక్కిపోయి పటేల్‌ను ప్రధానిని చేయలేము. కాకపోతే గతించిన కాలాన్ని గుర్తుచేసుకుంటూ దివంగతులైన జాతీయ నేతలను కించపరిచేలా ఈరోజు విమర్శలు చేసుకోవడం సరికాదు.

వారసత్వ రాజకీయాలకు పుట్టినిల్లు లాంటి కాంగ్రెస్‌వాళ్లకు నెహ్రూ, ఇందిర, రాజీవ్, సోనియాలు తప్పితే ఇంకెవరూ జాతీయ నేతలుగా కనిపించరు. ఈరోజుకూ వాళ్లనేదేమిటంటే... ఇందిరాగాంధీ హత్యకు గురికాపోయి వుంటే, రాజీవ్‌గాంధీయే బ్రతికివుంటే, మధ్యలో చిల్లరమల్లర నాయకులు ప్రధానులు కాకుండా వాళ్లే దేశాన్ని ఏలి వుంటే ఇదివరకు ఈ దేశం ఏ అమెరికాలాగో, జపాన్, జర్మనీల మాదిరిగానో తయారై ఉండేదని చెబుతుంటారు. ఇది కూడా చరిత్రే. దీనిని ఎవరూ మార్చలేరు. చనిపోయిన ఇందిర, రాజీవ్‌లను తెచ్చి మళ్లీ ప్రధానులుగా చేయలేము. గతించిన వారి పేర్లతో రాజకీయాలు చేయడమనేది ఒక నీచసంస్కృతి. గతంలో వాళ్లేదన్నా మంచి పని చేసారంటే అదివాళ్ల ఘనతే కాని వారి వారసులమని చెప్పుకుంటున్న వారి ఘనత కాదు. కాంగ్రెస్‌పార్టీలో వ్యక్తి పూజ ఎక్కువ. కాంగ్రెస్ అంటే నెహ్రూ కుటుంబీకులే అన్న పోకడలు ఆ పార్టీలో బాగా ముదిరివున్నాయి. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, లాల్‌బహదూర్‌శాస్త్రి పి.వి.నరసింహారావు వంటి మహనీయులు కూడా కాంగ్రెస్ నాయకులే. కాని ఊరూరా కాంగ్రెస్‌వాళ్లు నెహ్రూ, ఇందిరా, రాజీవ్ విగ్రహాలు పెట్టి పూజిస్తుంటారు గాని పటేల్, శాస్త్రి, పి.వి. విగ్రహాలను వాళ్లు ఏ ఒక్క ఊర్లోనన్నా పెట్టిన దాఖలాలు లేవు. వీళ్లు విగ్రహాలు పెట్టినంత మాత్రాన ఈ మహానేతలు ప్రజల మనసుల్లో నుండి పోయేదేమీ లేదు. కాకపోతే కాంగ్రెస్‌లో కొందరు మహానేతలను నిర్లక్ష్యం చేసే సంప్రదాయమున్నందున వారిని ఇతర రాజకీయ పార్టీలు ప్రచారానికి వాడుకుంటున్నాయి. ఈరోజు పటేల్ అయినట్లే రేపు శాస్త్రి, పి.వి.నరసింహారావుల విగ్రహాలను కూడా ఇతర పార్టీలు పెట్టేందుకు ముందుకు రావచ్చు. కాంగ్రెస్‌లో మొదలైన దివంగత మహానేతల వారసత్వ సంస్కృతి ఆ పార్టీకే సవాల్ విసిరేలా మారుతుండడం విచిత్ర పరిణామం.

### వికారపు సంస్కృతి



భారత్ అంటేనే వారసత్వ రాజకీయాలకు పెట్టింది పేరు. కూలీ కొడుకు కూలీగానే వుండాలి, రైతు కొడుకు రైతుగానే మారాలి, డాక్టర్ కొడుకు డాక్టర్‌గా, యాక్టర్ కొడుకు యాక్టర్‌గా, లీడర్ కొడుకు లీడర్‌గా పరిణమించే వారసత్వపోకడలకు దేశంలో ఇంకా కాలం చెల్లలేదు.

## 'అంతర్'జాతీయం

- భారత్ – ఆస్ట్రేలియాల మధ్య జరిగిన 7వన్డేల సిరీస్‌ను భారత్ 3-2తేడాతో గెలిచింది. వర్షం కారణంగా రెండు మ్యాచ్‌లు రద్దయ్యాయి. 3వతేదీ బెంగుళూరులో జరిగిన వన్డేలో రోహిత్‌శర్మ 158బంతుల్లో (డబుల్‌సెంచరీ)209 పరుగులు చేసి రికార్డు సృష్టించడం విశేషం. 16సిక్సర్లతో శర్మ ప్రపంచరికార్డు సృష్టించారు.
- ఐసీసీ వన్డే ర్యాంకింగ్‌లో విరాట్ కోహ్లీ మొదటిస్థానంలో నిలిచాడు.
- పాకిస్థాన్ జానపద గాయని రేష్మా(66) 3వ తేదీ లాహోర్‌లో మరణించారు. ఆమె కొంతకాలంగా గొంతు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. 1947లో ఆమె భారత్‌లోని రాజస్థాన్ రాష్ట్రం బికనీర్‌లో జన్మించారు. దేశ విభజన సమయంలో వారి కుటుంబం పాకిస్థాన్‌కు వలసపోయింది.
- ఎన్నికల ఫలితాల సర్వేలపై నిషేధం విధించాలన్న ప్రతిపాదనను సమర్థిస్తూ కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి లేఖ వ్రాయడాన్ని ఇతరపార్టీలు తప్పుపట్టాయి.
- అమెరికా డ్రోన్ల దాడిలో పాకిస్థాన్ తాలిబన్ అధిపతి హకీముల్లా మసూద్ మృతి చెందాడు. ఇటీవల ఉత్తర వజీరిస్థాన్‌లో ఈ దాడి జరిగింది.
- న్యూఢిల్లీకి చెందిన భారత సంతతి హిందూస్వామీజీ యస్.యజ్ఞసుబ్రమణియన్‌కు అత్యంత అరుదైన 'ధర్మాత్మ' బిరుద లభించింది. 12వందల సంవత్సరాల చరిత్రగల శృంగేరిపీఠం సుదీర్ఘచరిత్రలో ఈ బిరుదు పొందిన మూడోవ్యక్తి సుబ్రమణియన్. శృంగేరీ శంకరాచార్య భారతీ తీర్థానంద మహాస్వామి ఆయనను ఈ బిరుదుతో సత్కరించారు.
- ఈ నెలలో జరిగే చత్తీస్‌గఢ్ ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు మావోయిస్టులు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారని కేంద్రం హెచ్చరించింది. పోలింగ్ కేంద్రాలు, భద్రతా సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని విధ్వంసం సృష్టించేందుకు మావోయిస్టులు పెద్దసంఖ్యలో మోహరిస్తున్నారని, ఎన్నికలు పూర్తయ్యే వరకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం హెచ్చరించింది.
- ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభమయ్యే కామన్‌వెల్త్ దేశాధినేతల సమావేశానికి వెళ్ళరాదంటూ తమిళనాడు నుంచి ప్రధాని మన్మోహన్‌సింగ్‌పై ఒత్తిడి పెరుగుతుంది. శ్రీలంకలో తమిళులపై జరుగుతున్న అరాచకాలకు నిరసనగా తమిళనేతలు ప్రధానిపై ఒత్తిడి తెస్తున్నారు. కేంద్రమంత్రులు జయంతి నటరాజన్, నారాయణస్వామి, జి.కె.వాసన్‌లు నేరుగా ప్రధానిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఆర్థికమంత్రి పి.చిదంబరం కూడా శ్రీలంకకు వెళ్లొద్దని ప్రధానిని కోరుతున్నట్లు తెలుస్తుంది. శ్రీలంకు వెళ్లే విషయంలో మన్మోహన్‌సింగ్ తన నిర్ణయాన్ని మార్చుకోవాలని బీజేపీ నేత సుబ్రహ్మణ్యం స్వామి డిమాండ్ చేశారు. శ్రీలంకకు వెళితే యూపీఏ సర్కార్‌కు తీవ్ర పరిణామాలు తప్పవని డీఎంకె అధినేత కరుణానిధి హెచ్చరించగా, ఈ విషయంపై ఇప్పటికే అన్నాడిఎంకె అధినేత్రి జయలలిత అసెంబ్లీలో తీర్మానం చేయించారు.

## వార్త వ్యాఖ్య

వార్త :- విభజనకు మేం వ్యతిరేకం. – కేంద్రప్రభుత్వానికి జగన్ లేఖ.
వ్యాఖ్య :- *ఈ లేఖ ఏదో నిర్ణయానికి ముందే రాసుంటే బాగుండేది.*

వార్త :- సీఎం అమావాస్య చంద్రుడిగా మిగిలిపోతారు. – దత్తాత్రేయ.
వ్యాఖ్య :- *అమావాస్య ఒకేరోజు... గుర్తుంచుకోండి!*

వార్త :- అఖిలపక్షం పేరుతో విభజన ఆపొద్దు. – కేసీఆర్.
వ్యాఖ్య :- *ఆపాలంటే మరి ఏదో ఒక కారణం కావాలికదా?*

వార్త :- ప్రైవేట్ బస్సులను నిషేధించాలి. – సీపీఐ నారాయణ.
వ్యాఖ్య :- *మీకు 'ప్రైవేటు' అంటేనే పడదుగా?*

వార్త :- మీ లేఖకు మేం స్పందించం. – కేంద్రహోంశాఖకు రాఘవులు లేఖ.
వ్యాఖ్య :- *టైం వేస్ట్ పంచాయితీ అంటారా?*

వార్త :- 'టీ'బిల్లుకు సంపూర్ణ మద్దతు. – బీజేపీ అధ్యక్షుడు రాజ్‌నాథ్‌సింగ్.
వ్యాఖ్య :- మీకు సీమాంధ్రతో పనిలేనట్లుంది.

వార్త :- హెలికాప్టర్‌లో తిరిగితే సమస్యలు తెలుస్తాయా! – చంద్రబాబు.
వ్యాఖ్య :- *సీఎంగా వున్నప్పుడు మీరు చేసిందేమిటో?*

వార్త :- ఎలా చంపమంటారని అడిగినట్లుంది. – విభజనపై మంత్రి పితాని.
వ్యాఖ్య :- *ఉరితీసే ముందు ఆఖరి కోరికంటే ఇదే!*

వార్త :- ఇది అస్తవ్యస్థ విభజన. – బీజేపీ నేత వెంకయ్య.
వ్యాఖ్య :- *దీనికి మళ్ళీ మీ మద్దతొకటి!*

వార్త :- కిరణ్ కొత్తపార్టీ పెడితే 10లక్షలు చందా. – మాజీమంత్రి డి.ఎల్.రవీంద్రరెడ్డి.
వ్యాఖ్య :- *మీ పదిలక్షల కోసం ఆయన పార్టీ పెట్టాల్నా?*

వార్త :- కొత్తపార్టీలు మనుగడ సాగించలేవు. – మంత్రి డొక్క.
వ్యాఖ్య :- *పాత పార్టీలకే దిక్కులేదంటారా?*

వార్త :- నెలాఖరులోగా పార్టీ. – మందా కృష్ణ.
వ్యాఖ్య :- *బ్యాలెట్ పేపర్ పొడుగు పెంచడానికా?*

వార్త :- విడిపోయినా కలిసుండాలి. – వి.హెచ్.
వ్యాఖ్య :- *విడిపోకున్నా కలిసుండడానికేం?*

వార్త :- సిఎం కిరణ్‌ది సమైక్య కలరింగ్. – రోజా.
వ్యాఖ్య :- *కలరింగ్ ఇచ్చే టాలెంట్ ఆయనకు ఉండుంటే రాష్ట్రానికి ఈ గతి పట్టేదా?*

PDF Compressor Free Version



# బుస కొట్టిన బస్సు

→ ప్రజలపై ఆర్టీసీ ఛార్జీల బాదుడు
→ నష్టాల పేరుతో భారీవడ్డన

## → నెల్లూరుజిల్లాలో 3కోట్లుకుపైగా భారం



మూలిగే నక్క మీద...తాటికాయపడ్డట్టు నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగి ఓ ప్రక్క... కరెంటు సర్‌చార్జీలంటూ మరోప్రక్క... మునిసిపల్ ఇంటి పన్నుల పెంపు అంటూ ఇంకో పక్క... మండిపోయే కూరగాయధరలు ఇలా పేద మధ్యతరగతి ప్రజలు తట్టుకోలేక నానాయాతనలు పడుతుంటే ఆర్టీసీకి నష్టం వచ్చిందంటూ ఈ మధ్యన టోల్ చార్జీలు పెంచి, బస్టాండ్లు అభివృద్ధి పేరుతో నిలువునా వాతలుతీసి ఇప్పుడు తాజాగా ప్రయాణీకుల మీద ప్రభుత్వం పెనుభారం మోపింది. డొక్కు బస్సులు తిరుగుతున్నా పట్టించుకోకుండా, బస్టాండ్లలో కనీస వసతులు కల్పించకుండా ప్రభుత్వం చార్జీలు పెంచడంలో మాత్రం యమా ఆసక్తి కనబరిచింది. నెల్లూరు రీజియన్ జిల్లా పరిధిలో 10 డిపోలు ఉన్నాయి. 832 ఆర్టీసీ బస్సులు తిరుగుతున్నాయి. వీటిల్లో పల్లెవెలుగు బస్సులు 474 ఉన్నాయి. ఎక్స్‌ప్రెస్‌లు 232, డీలక్స్ 27, సూపర్ లగ్జరీ 87, ఇంద్ర 2, గరుడా బస్సులు 10 వరకు ఉన్నాయి. ఇవన్నీ రోజుకు 3.60లక్షల కిలోమీటర్లు తిరుగు తున్నాయి. రీజియన్ పరిధిలో దాదాపుగా 3లక్షల మంది రోజూ ఆర్టీసీ బస్సుల ప్రయాణం ద్వారా గమ్యస్థానాలకు చేరుతున్నారు. ప్రయాణీకుల నుంచి చార్జీలరూపంలో ఆర్టీసీకి రోజుకు సరాసరి 75 లక్షల నుంచి 85లక్షల వరకు రాబడి వస్తున్నది. ఈ క్రమంలో ప్రయాణీకులకు సరైన వసతులు కల్పించడంలో విఫలమైన ప్రభుత్వం చార్జీలను పెంచడంలో మాత్రం ఆసక్తి కనబర్చింది. అన్ని బస్సుల్లో ప్రస్తుత టిక్కెట్టు ధరపై 10శాతం మేర ఛార్జీలను పెంచుతున్నట్లు సోమవారం ప్రకటించింది. ఆర్టీసీ ఛార్జీలను పదిశాతం పెంచడం, సాధారణ బస్సు పాసులను సైతం వదలక పోవడంతో జిల్లాలో ప్రయాణీకులపై దాదాపు 3కోట్ల భారం పడింది. ఆర్టీసీ బస్సుల్లో ఎక్కువగా పేద, మధ్యతరగతి ప్రజలు ప్రయాణిస్తుంటారు. పెంచిన టిక్కెట్టు ఛార్జీల ప్రభావం మరింత భారంగా మారింది.

ఎంత పెంచినా అవసరాలకు ప్రయాణం మరింత భారంగా మారింది. ఎంత పెంచినా అవసరాలకు ప్రయాణం చేయాల్సిందే. కాని ఏమీచేయలేని స్థితిలో అడకత్తెరలో పోకచెక్కలాగ సామాన్య ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు.

# పరమచెత్తగా విభజన

**- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి**

రాష్ట్ర విభజన ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత చెత్తగా చేస్తుందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం నెల్లూరులోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏకపక్షంగా, అప్రజాస్వామికంగా, అనాగరికంగా విభజన వుందన్నారు. సీట్లు, ఓట్ల కోసమే కాంగ్రెస్ విభజన దుర్మార్గానికి పాల్పడుతుంది. విభజన విషయంలో కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు. ఈ మెయిల్స్ ద్వారా తమ అభిప్రాయాలు తెలపాలని కోరడంతోనే సీమాంధ్రుల సమస్యలపట్ల వీరికున్న అవగాహనేమిటో అర్థమవుతుంది. ఎన్డీఏ హయాంలో పరిపాలనా సౌలభ్యం కోసం ఎలాంటి సమస్యలు లేకుండా మూడు రాష్ట్రాలను ఏర్పాటుచేసాం. కాని కాంగ్రెస్ ఏకపక్ష నిర్ణయం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో సమస్యలు తలెత్తాయి. మరోపక్క కేసీఆర్ రెచ్చగొట్టే మాటలు సీమాంధ్రుల మనోభావాలను గాయపరిచాయి. సీమాంధ్రుల సమస్యలపై బీజేపీ చిత్తశుద్ధితో పోరాడుతుందని ఆయన చెప్పారు. చిన్నరాష్ట్రాల ఏర్పాటుకు తాము సమ్మతమేనని, అయితే ఇరుప్రాంతాలకు సమన్యాయం చేయకుండా కాంగ్రెస్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పి.సురేంద్రరెడ్డి, నాయకులు యం.ఈశ్వరయ్య, ఎం.శ్రీనివాసులు, కాకువిజయలక్ష్మి, జీవరత్నం, మమతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధికి కృషిచేసిన వారికి అవార్డులు

డీబీయం ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్ డి.చిరంజీవి ఈనెల 4న ఒక ప్రకటనలో రాష్ట్రస్థాయి అంబేద్కర్, జ్యోతిరావుఫూలే స్మారక అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానించారు. దళితుల అభివృద్ధికి పాటుపడిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తమకృషిని విశదపరుస్తూ ఈనెల 20లోగా ఒంగోలులోని తమ సంస్థ కార్యాలయానికి దరఖాస్తు చేయమని కోరారు. వివరాలను 96403 20065లో సంప్రదించమని తెలిపారు.


ఆటల్లో మేటిగా నిలిచిన....

# రత్నం పబ్లిక్‌స్కూలు విద్యార్థులు

ఇటీవల నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి అండర్-14, 17 స్కూల్ గేమ్స్ పోటీల్లో ధనలక్ష్మీపురంలోని రత్నం పబ్లిక్‌స్కూలు విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. అండర్-14 బాలుర విభాగంలో ఎస్‌వీకిషోర్, పీపీ వికాస్, షేక్ మహబూబ్‌బాషా, అండర్-17 బాలుర విభాగంలో పి.శివచంద్ర, వి.ప్రేమ్‌కుమార్, కె.వెంకటరెడ్డి, బాలికల విభాగంలో జి.విజిత, కె.లీలావతి, బి.చైతన్య, కె.జాహ్నవిలు విజేతలుగా నిలిచారు. రత్నం పబ్లిక్ స్కూలు ఫౌండర్ డైరెక్టర్ కె.వి.రత్నం, అకడమిక్ డైరెక్టర్ కె.శంకరయ్య, ప్రిన్సిపల్ సీపీ సతీష్‌కుమార్, ప్రైమరీ ప్రిన్సిపల్ కె.పుష్పలత, వ్యాయామవిద్య ఉపాధ్యాయుడు చిట్టిబాబులు ఈనెల 4న పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వీరిని అభినందించారు.

నారాయణరెడ్డిపేట సందుల్లో...

# పందుల మందలు



నెల్లూరు నగర పరిధిలోకి వచ్చిన నారాయణరెడ్డిపేటలో పందుల స్వైర విహారంతో రోగాలు ప్రబలుతున్నాయని ఈ సమస్య నుంచి ప్రజలను రక్షించాలని కోరుతూ వైయస్సార్సీపీ రూరల్ సమన్వయకర్త కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందించారు. పందుల బెడదతో, దోమల రొదతో నారాయణరెడ్డిపేట పరిసర ప్రాంతాలలోని ప్రజలు రకరకాల రోగాల బారినపడి నగరంలోని ఆసుపత్రులకు వెళ్ళి నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. నగరంలో భాగమైనా అభివృద్ధిలో మాత్రం ఆమడ దూరంలో నిలిచి ఈ ప్రాంతం సమస్యల నిలయంగా మారిందని ఇప్పటికైనా అధికారులు స్పందించి పందుల నుంచి వారిని రక్షించాలని అన్నారు.

# శభాష్ పోలీస్!

పోలీసులంటే ప్రజల్లో వున్న అసంతృప్తి, కొన్ని సమయాల్లో వారు తీసుకునే వేగవంతమైన చర్యలతో తొలగిపోయి కృతజ్ఞతాభావం వెల్లివిరుస్తుంది. దొంగతనం జరిగితే పోలీసులకు ఫిర్యాదు చేసినా ఒకటే, చేయకపోయినా ఒకటే అనే నిర్లిప్తభావం ప్రజల మనస్సుల్లో ఎక్కువశాతం నెలకొని వున్నది నిజం. అయితే దొంగతనంతో తాము పోగొట్టుకున్న సొమ్ము పోలీసులు రికవరీచేసి అందిస్తే ఎంతటి వారైనా వారికి చేతులెత్తి హృదయపూర్వకంగా నమస్కరిస్తారు. అదే జరిగిందక్కడ. నెల్లూరులోని అరుణాచలం వీధిలో నివాసముంటున్న విశ్రాంత అధ్యాపకులు పువ్వాడ మోహనరావు ఇంట్లో గత జూలై 14న దొంగతనం జరిగింది. జిల్లా ఎస్పీ పీవీఎస్ రామకృష్ణ అప్పట్లో సంఘటనా స్థలాన్ని పరిశీలించి దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసారు. గతనెల 17న నగర డీఎస్పీ పి.వెంకటనాథరెడ్డి నేతృత్వంలో సీసీఎస్, 2వ నగరపోలీసులు దర్యాప్తు చేసి దొంగలను పట్టుకొని వారి వద్ద నుండి 70లక్షల విలువైన నగలను స్వాధీనం చేసుకున్నారు. అందులో మోహనరావు ఇంట్లో దొంగిలించబడ్డ 580గ్రాముల బంగారం, 1300గ్రాముల వెండి నగలను ఆయనకు అందించారు.

దీంతో మోహనరావు ఎంతో సంతోషించి జిల్లా ఎస్పీ రామకృష్ణను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడూ పోలీసులు ఇలా చురుకుగా తమ విధులు నిర్వర్తిస్తుంటే ప్రజలందరూ వారికి బ్రహ్మరథం పడతారు.

# ఆటలతో ఆనందం



క్రీడాకారులతో ప్రొ॥ నాగేంద్రప్రసాద్


ఈ నెల 5వ తేదీన కోట మండలం విద్యానగర్ లోని ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండో విడత అంతర్ కళాశాలల క్రీడాపోటీలను విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నాగేంద్రప్రసాద్ ప్రారంభించారు. ముందుగా ఆయన జాతీయజెండాను ఆవిష్కరించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. చదువులతో పాటూ క్రీడలకు కూడా విద్యార్థులు ప్రాధాన్యతనివ్వాలని ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన చెప్పారు. ఆటలు విద్యార్థులలో ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయన్నారు. ఎన్‌బికెఆర్ కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలకు ప్రాధాన్యతనివ్వడం కోసం 14ఎకరాల క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో వీఎస్‌యూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి చంద్రమౌళి, ఫిజికల్ డైరెక్టర్లు మల్లికార్జునరెడ్డి, ప్రభాకర్, మాల్యాద్రి పాల్గొన్నారు.

అమలులో

# "మీసేవ" జిల్లా ఫస్ట్

"మీసేవ" ద్వారా పలు సేవలు అందించడంలో నెల్లూరు జిల్లా ప్రథమ స్థానంలో ఉందని రాష్ట్ర సమాచార సాంకేతిక కార్యదర్శి సంజయ్‌రాజు పేర్కొన్నారు. జిల్లా సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాదు నుంచి మంగళవారం ఆయన మాట్లాడారు. మీసేవ ద్వారా రెవెన్యూ పరంగా ఇచ్చే కుల, ఆదాయ, నివాస తదితర ధృవీకరణ పత్రాల మంజూరులో ఆలస్యం లేకుండా సేవలు అందించారన్నారు. ప్రతి జిల్లాకు ఈ ప్రాజెక్ట్ కింద పాత రికార్డులను భద్ర పరచేందుకు రూ.50లక్షలు కేటాయిస్తున్నట్లు సంజయ్ రాజు పేర్కొన్నారు.

# ఎస్సీసెల్ సంయుక్త కార్యదర్శిగా కాకాని సుజాతమ్మ



సుజాతమ్మకు నియామకపత్రాన్ని అందజేస్తున్న టి.బాలసుధాకర్

కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఎస్సీసెల్ సంయుక్త కార్యదర్శిగా కోవూరు హరిజనవాడకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త కాకాని సుజాతమ్మను నియమించారు. ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎ.కృష్ణ ఆదేశాల మేరకు జిల్లా సెల్ అధ్యక్షులు టి.బాలసుధాకర్ ఆమెకు నియామకపత్రాన్ని అందజేసారు.

# క్రికెట్ బంతుల పంపిణీ



వీడం వన్డేల సిరీస్‌లో ఆస్ట్రేలియాపై భారత్ ఘన విజయం సాధించిన సందర్భంగా నెల్లూరు జెండావీధిలో ముస్లిం యూత్ ఆధ్వర్యంలో పిల్లలకు స్వీట్లు, క్రికెట్ బాల్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఖలీద్, మీరామొహిద్దీన్, షాన్ వాజ్, నాసర్‌ఖాన్, గయాజ్, ఉమర్, అల్తాఫ్, ఏజస్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# లంచం అడిగితే ఖబడ్దార్!

**--- జిల్లా ఖజానా కార్యాలయ ఉపసంచాలకులు ప్రతాప్ ---**

"ధనం మూలం ఇదం జగత్" అన్నది ఆర్యోక్తి. ప్రభుత్వ సేవలు అందించి పదవీ విరమణ చేసిన విశ్రాంత ఉద్యోగులు, సాధారణ ఉద్యోగులు గత రెండు నెలల్లో ఆ ధనం అందక నానాఇబ్బందులు పడుతున్నారు. ఐతే ఎవరెటుపోతే మాకేం మా ఆమ్యామ్యాలు మాకు అందితేనే ఎవరికైనా బిల్లులు చెల్లించేది అన్న చందంగా జిల్లా ఖజానా, ఉపఖజానా కార్యాలయ సిబ్బంది వ్యవహరించడం పరిపాటి. ఐతే ఆ విషయం దృష్టిలో కొచ్చిందో ఏమో జిల్లా ఖజానా ఉపసంచాలకులు రుద్రప్రతాప్ ఖజానా కార్యాలయ సిబ్బందిలో ఎవరైనా అక్రమమార్గంలో పయనిస్తే కఠిన చర్యలు తప్పవని ఈనెల 4న ఒక ప్రకటన చేసారు. అంతేకాక పింఛన్ల మంజూరులో అలసత్వం ప్రదర్శించకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎవరైనా లంచం అడిగితే 98487 78490కు ఫిర్యాదు చేయమని తెలిపారు.

PDF Compressor Free Version



# సూక్ష్మ పీఎస్ఎల్వీ-సి25 వెండి నమూనా





పీఎస్ఎల్వీ-సి25 రాకెట్ విజయవంతంకావాలని ఆకాంక్షిస్తూ నెల్లూరు నగరం జెండావీధికి చెందిన స్వర్ణకారుడు సూక్ష్మనమూనాలసృష్టికర్త షేక్‌ముసవ్వీర్ వెండితో రాకెట్ నమూనాను రూపొందించాడు. 4 గ్రాముల వెండితో 6 సెం.మీ ఎత్తు, 2 సెం.మీ వెడల్పుతో తయారుచేసారు. రాకెట్ నమూనా వద్ద భారత ప్రధాని మన్మోహన్‌సింగ్ జెండా ఊపి ప్రారంభిస్తున్నట్లు రూపొందించారు. ఆనమూనా తయారు చేయడానికి 10గంటల సమయం పట్టిందని ముసవ్వీర్ సోమవారం తెలిపారు.

**మినియేచార్ కాగితంపై**

పియస్ ఎల్వీ-సి25 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని నెల్లూరుకు చెందిన సూక్ష్మకళాకారుడు, ఉపాధ్యాయుడు గంధవళ్ల ఉమాశంకర్ మినియేచర్ పేపర్ ఆర్ట్‌తో 2సెంమీ ఎత్తుతో రాకెట్ నమూనాను రూపొందించారు. దీనిని తయారు చేయడానికి ఒక్కరోజు సమయం పట్టిందని ఉమాశంకర్ తెలిపారు. ప్రయోగం విజయవంతానికి కృషి చేస్తున్న శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలుపుతూ నమూనాను తన చేతివేళ్లపై ప్రదర్శించారు. ఈరాకెట్‌పై జాతీయ పతాకం, ఇండియా, భారత్, పిఎస్ఎల్వీ ఇస్ఆర్వో అనే పదాలను చిత్రించారు.

# రోడ్డు పనులు డిసెంబరుకల్లా పూర్తి చేయాలి



రోడ్డు పనులను డిసెంబరు కల్లా పూర్తి చేయాలని నెల్లూరు రూరల్, నగర శాసనసభ్యులు ఆనం వివేకానందరెడ్డి, ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డిలు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆశాఖ అధికారులతో పాటు టౌన్‌ప్లానింగ్, విద్యుత్తు, పోలీసు అధికారులతో ఆర్ అండ్ బి ఎస్ఈ కార్యాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. నెల్లూరు నగర, రూరల్ ప్రాంతాల్లో ఆలస్యంగా, నాసిరకంగా రోడ్ల నిర్మాణపనులు జరుగుతున్నాయని వేగవంతం చేయాలన్నారు. పనులు జరిగేటపుడు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మినీబైపాస్ రోడ్డు పనులు ఎందుకు ఆలస్యంగా జరుగుతున్నాయని, కాంట్రాక్టర్‌ను పిలిచి గట్టిగా చెప్పాలన్నారు. శిలాఫలకాల్లో "రాజీవ్ మార్గ్" పేరును వేయించాలని సూచించారు. గొలగమూడి రోడ్డు నిర్మాణంలో అడ్డంకులు ఉంటే వాటిని తొలగించకుండా ఖాళీ ఉన్న చోట రోడ్డును జరిపివేయాలన్నారు. పనులు నిదానంగా చేయిస్తున్నారని డిఇ గాలిరెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేసారు. రోడ్డు ప్రాంతాల్లో ఉన్న పూరి గుడిసెలను తొలగించి వారికి ఉండటానికి స్థలాలను చూపించాలన్నారు. త్వరగా కరెంటు స్థంభాలను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ శేషుకుమార్, నగర కమీషనర్ శ్యాంసన్, తహశీల్దార్ నరశిహులు, డిఎస్పీ వెంకటనాథ్‌రెడ్డి ట్రాఫిక్ సిఐలు సురేష్‌కుమార్‌రెడ్డి, సుబ్బారెడ్డి పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.


# ఆర్టీసీ ఛార్జీలు పెంపుపై బీజేపీ రాస్తారోకో



రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలకు నిరసనగా బీజేపీ, బీజేవైయం ఆధ్వర్యంలో మంగళవారం నెల్లూరు విఆర్‌సి సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం బీజేపీ నగర అధ్యక్షుడు మండ్ల ఈశ్వరయ్య, బీజేవైయం జిల్లా అధ్యక్షుడు మొగరాల సురేష్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు, విద్యార్థులకు అందిస్తున్న రాయితీలను కూడా వదలకుండా పల్లె వెలుగు బస్సులు ద్వారా కూడా భారాన్ని మోపి రూ.24 లక్షలు అదనపు భారాన్ని మోపడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజేష్, డి.విజయకుమార్, యాకసిరి రాజు, జి.కృష్ణ, బి.మల్లికార్జున్ పాల్గొన్నారు.

# ప్రజలకు న్యాయం చేస్తేనే పోలీసు ఉద్యోగానికి సార్ధకత

## నెల్లూరు జిల్లా ఎస్పీ రామకృష్ణ



ప్రజలు సమస్యలు తెలుసుకుని వారికి న్యాయం చేస్తేనే పోలీసు ఉద్యోగానికి సార్ధకత ఉంటుందని లేకుంటే పోలీసులపై విశ్వాసం పోతుందని నెల్లూరు జిల్లా ఎస్పీ పివీయస్ రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ఉమేష్‌చంద్ర సమావేశమందిరంలో ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు ప్రజా పోలీసు ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమం జరిగింది ప్రకాశం, గుంటూరు జిల్లాలకు చెందిన 35 మంది శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్సైలు రెండు నెలలుగా జిల్లాలో శిక్షణ పొందుతున్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి వారికి నెల్లూరు డి.ఎస్.ఆర్.బి విధులు కేటాయించారు. అందులో భాగంగా వారందరూ పోలీసు ప్రజా విజ్ఞప్తుల దినంకు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించాలని సమస్యాత్మకంగా ఉన్న కేసుల వివరాలకు సంబంధించి నోట్ తయారు చేసుకోవాలని సూచించారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు పట్ల మర్యాదగా మెలగాలన్నారు. నీతి నిజాయితీగా విధులు నిర్వర్తిస్తూ పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్పీ సిఐ జయరామసుబ్బారెడ్డి, మహిళ సిఐ నాగేశ్వరమ్మ, డి.సి.ఆర్.బి.సిఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ హెల్త్‌క్యాంపులు

ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్‌కుమార్ ఈనెల 4న ఒక ప్రకటనలో జిల్లాలోని 3మండలాల్లో నిర్వహించనున్న ఆరోగ్యశ్రీ హెల్త్ క్యాంపుల గురించి తెలిపారు. ఆత్మకూరు మండలం మహిమలూరు ప్రభుత్వపాఠశాలలో 12న, సంగంలో 21న, బాలాయపల్లి మండలం వెంగమాంబపురంలో 24న ఈ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు హెల్త్‌క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సివిల్స్‌కు ఉచిత శిక్షణ

యూపీఎస్సీ, ఏపీపీఎస్సీ, పీవో, సివిల్ సర్వీసెస్-2013కు హాజరుకానున్న అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వి.సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ఉత్తీర్ణులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల అభ్యర్థులు ఈ నెల 8తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వీరికి నగరంలోని డీకేడబ్ల్యూ కళాశాలలో నవంబర్ 10న అర్హతపరీక్ష ఉంటుందన్నారు. http://apbcwelfare.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులు పొందవచ్చన్నారు. వివరాలకు 0861- 233 8300లోగాని నెల్లూరు పోస్టల్‌కాలనీలోని ఏపీ బీసీ స్టడీ సర్కిల్‌లోగాని సంప్రదించాలన్నారు.

## గుంటూరుకు కిషోర్‌బాబు

గుంటూరులో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐగా బదిలీ అయిన నెల్లూరు ఎస్‌టీ ఇన్‌స్పెక్టర్ కిషోర్‌బాబు ఈ నెల 4న అక్కడ బాధ్యతలు స్వీకరించారు.

## సమైక్యవాదం మాటల్లో కాదు...చేతల్లో చూపించాలి



సభలో ప్రసంగిస్తున్న వి.లక్ష్మణరెడ్డి

రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి తనది సమైక్యవాదమని మాటల్లో చెప్తున్నారని, చేతల్లో చూపడంలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిరక్షణ వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ వి.లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరు టౌన్‌హాల్లో సమైక్యాంధ్ర ఉద్యమం - మన కర్తవ్యం నినాదంతో ఏర్పాటుచేసిన సభలో పాల్గొని ప్రసంగించారు. సిఎం రాష్ట్ర అసెంబ్లీ సమావేశపరచి 80మంది శాసనసభ్యులను సమైక్యాంధ్ర వాదానికి ఒప్పించి శాసనంచేసి ఢిల్లీ పెద్దలకు పంపివుంటే ఈ సమస్య ఏనాడో పరిష్కారమయ్యేదన్నారు. నెల్లూరుకు చెందిన బీజేపీ జాతీయనాయకుడు ఎం.వెంకయ్యనాయుడు రాష్ట్రాన్ని ముక్కలు చేసేందుకు పూనుకోవడం జాలిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిరక్షణ వేదిక జిల్లా కోఆర్డినేటర్ షేక్ గాజుల ఫరూక్‌అలీ, ఎన్‌జిఓ జిల్లా అధ్యక్షుడు సి.రవీంద్రబాబు, నూనె నారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి, ఆచార్య ఆదిత్య, డాక్టర్ అంకిరెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి



గూడూరు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాచేస్తున్న సిపిఐ నాయకులు, ప్రజలు

గూడూరు మండలంలోని దివిపాళెం పంచాయతీలో భూకబ్జాదారులపై చర్యలు తీసుకొని అదే ప్రాంతంలోని పేద కుటుంబాలకు ఇళ్ళ స్థలాలు, ఏడో విడతలో భూమి పంపిణీ చేయాలని ధర్నా, నిరసన కార్యక్రమాలను సోమవారం ఏఐటీయుసీ, సీపీఐ నాయకులు నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వి.రామరాజు సిపిఐ నాయకులు రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించారు. అర్హులైన పేదలకు ఇళ్ళస్థలాలు పంపిణీచేయాలని, కబ్జాదారులచేతులలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆధార్‌కార్డుతో సంబంధం లేకుండా గ్యాస్‌ను ఇవ్వాలని వారు కోరారు. గూడూరు తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాజేష్‌కుమార్, ప్రభాకర్, బాలకృష్ణ, శాంతి, రమణమ్మ, దామా అంకయ్య పాల్గొన్నారు.

# విభజన ద్రోహులకు గుణపాఠం చెప్పాలి



మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

రాష్ట్రాన్ని విభజించే ద్రోహులకు సీమాంధ్ర ప్రాంత ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని జేఏసీ నాయకులు అన్నారు. ఈ నెల 2న సమైక్య నిరసనలు గూడూరు టవర్‌క్లాక్ వద్ద తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోనియాసుర వధను నిర్వహించారు. పది తలల రాక్షసరూపంలో ఉన్న చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పట్టణంలో ర్యాలి చేపట్టి, అనంతరం టవర్‌క్లాక్ వద్ద తగలబెట్టారు. ప్రస్తుతం సోనియా, మంత్రుల చిత్రపటాలను మాత్రమే తగులబెట్టామని రాష్ట్ర విభజన జరిగితే ద్రోహులైన ప్రజాప్రతినిధులను ప్రజలు నడిరోడ్డుపై తగులబెడు తారని గుర్తుచేశారు. ఇకనైనా అన్ని వర్గాల ప్రజల ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని రాష్ట్ర సమైక్యతకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు దశరథరామిరెడ్డి, కె.ఆర్.రెడ్డి, మస్తానయ్య, రాజేంద్రప్రసాద్, మేజర్ పొనకా శ్రీనివాసులురెడ్డి, జక్కంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నీలం రాజారెడ్డి, రవీంద్రబాబు, రాజు, సుధీర్, మధు, ఫిరోజ్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.


రాకెట్ గమనాన్ని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు


రాకెట్ నమూనాను ప్రదర్శిస్తున్న ఇస్రో ఛైర్మెన్ రాధాకృష్ణన్

# అంబరాన్నంటిన ఆనందం

మంగళవారమే 'మంగళయాన్' ప్రయోగం

పీఎస్ఎల్వి-సి25 రాకెట్ ప్రయోగాన్ని మంగళవారం దేశమంతా ఆసక్తిగా తిలకించింది. దేశం నలుమూలలా వుండే ప్రజలే ఈ ప్రయోగం పట్ల అంత ఆసక్తి చూపిస్తే, ఇక ఆ ప్రయోగానికి సమీపంలో వున్న ప్రజలకు ఇంకెంత ఆసక్తి వుండాలి. సాధారణంగానే శ్రీహరికోటలో వున్న స్థానికులు ప్రతి రాకెట్ ప్రయోగాన్ని కూడా ఎంతో ఆసక్తిగా వీక్షిస్తుంటారు. ప్రయోగం విజయవంతం కావాలని ముందుగానే ఇళ్ళల్లో భగవంతుడిని ప్రార్థించి మరీ వస్తారు. మంగళవారం నాటి ప్రయోగం మరింత ప్రతిష్టాత్మకమైనది కావడంతో స్థానికులలో మరింత ఉత్సుకత పెరిగింది. ప్రయోగానికి అరగంట ముందే షార్‌సెంటర్‌లో భవనాలపైకి చేరుకున్నారు. రాకెట్ పైకి లేవగానే ప్రజలు చప్పట్లు కొడుతూ తమ హర్షం ప్రకటించారు. షార్‌కు సమీపాన పులికాట్ దీవుల గ్రామాలు, తడ, సూళ్లూరుపేట, డి.వి.సత్రం మండలాలలో ప్రజలు కూడా ఆ సమయానికి మిద్దెలమీదకు చేరి రాకెట్ ప్రయోగాన్ని తిలకించారు.


మిద్దెలపైకెక్కి ప్రయోగాన్ని వీక్షిస్తున్న స్థానికులు


ప్రయోగాన్ని కెమెరాల్లో బంధిస్తున్న మీడియా ప్రతినిధులు

# సమస్యల పరిష్కారానికి సర్పంచ్‌లకు శిక్షణ

**- నెల్లూరుజిల్లా అధికారులకు పంచాయతీరాజ్ శాఖ కమీషనర్ ఆదేశాలు -**


గ్రామపంచాయతిల్లోని సమస్యల పరిష్కారానికి నూతన సర్పంచ్‌లు, వార్డుసభ్యులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని పంచాయతీరాజ్‌శాఖ కమీషనర్ వరప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. గ్రామాల్లోని సమస్యలపై మంగళవారం హైదరాబాద్ నుంచి నెల్లూరు జిల్లాలోని పంచాయతి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్ఎఫ్‌సీ) 13వ ఆర్థిక సంఘ నిధులను సక్రమంగా ఖర్చుచేయాలని సూచించారు. గ్రామాల్లో పాలనాపర విషయాలను కంప్యూటరీకరించి ఆన్‌లైన్ తప్పనిసరని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పీసిఇఓ, ఇన్‌చార్జి డిపివో ఎం.జితేంద్ర, డిపివో కార్యాలయ ఏవో సుధ, మాలకొండయ్య, రాధారమణ పాల్గొన్నారు.

# విద్యార్థి జేఏసి ఆందోళన

సమైక్యాంధ్ర కోరుతూ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ రహదారిపై కనుపర్తిపాడు క్రాస్‌రోడ్డు వద్ద రాస్తారోకో చేసి ఆందోళన నిర్వహించారు. జాతీయ రహదారిపై బైఠాయించి కేంద్రప్రభుత్వ వైఖరికి నిరసనగా నినాదాలు చేసారు. విద్యార్థులు రోడ్డుపై ఆటలాడుతూ నిరసన తెలిపారు. విద్యార్థి జేఏసీ రాష్ట్ర కో-కన్వీనర్ ఆదిత్యసాయి మాట్లాడుతూ రాష్ట్ర విభజనను నిరసిస్తూ సీమాంధ్రలో అన్ని వర్గాల వారు ఆందోళనలు చేసినా ప్రభుత్వం దిగి రాకపోవడం దారుణమన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా గంటసేపు రాకపోకలు నిలిచిపోవడంతో వాహనాలు బారులు తీరాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ముజీర్, విద్యార్థి జేఏసీ జిల్లా కన్వీనర్ అంజయ్య విద్యార్థి జేఏసి నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వేగంగా పన్నులు వసూలు చేయాలి

నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈ నెల 4న కమీషనర్ జాన్ శ్యాంసన్ రెవెన్యూ ఉద్యోగులతో సమీక్షా సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నులు వసూలు చేసే సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని లేకుంటే వారి స్థానాల్లో ఇతర సిబ్బందిని నియమించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇచ్చిన లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినచర్యలు వుంటాయని పేర్కొన్నారు. ఇప్పటికే రెండునెలలు సమైక్యాంధ్ర సమ్మె కారణంగా పన్ను వసూలు కాలేదని, దానివల్ల ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. దీర్ఘకాలిక బకాయిలు వుండేవారిపై ప్రత్యేక దృష్టి సారించి పన్నులు వసూలు చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమీషనర్ భాగ్యలక్ష్మి, ఇన్‌ఛార్జి రెవెన్యూ అధికారి కృష్ణకిషోర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


కృతజ్ఞతలు

మా షోరూం ప్రారంభోత్సవానికి విచ్చేసి
మమ్ము ఆశీర్వదించిన
ముఖ్యఅతిథులకు, ఆత్మీయులకు, కస్టమర్ దేవుళ్ళకు, శ్రేయోభిలాషులకు
మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

నెల్లూరులో బజాజ్ ఆథరైజ్డ్ 3 వీలర్ డీలర్‌షిప్
MEGHANA మేఘన ఆటోమొబైల్స్
● సేల్స్ ● సర్వీస్ ● స్పేర్స్

Plot No.196A &196B, ఆటోనగర్, మెయిన్ రోడ్,
వేదాయపాలెం, నెల్లూరు ✆ 90599 99899


బుకింగ్స్ ప్రారంభమైనవి.



రాష్ట్ర విభజనను నిరసిస్తూ ఈ నెల 3వ తేదీన దీపావళి పండుగరోజు నెల్లూరులోని కెవిఆర్ పెట్రోల్‌బంకు సెంటర్‌లో సోనియాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వై.యస్.ఆర్.కాంగ్రెస్‌పార్టీ రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

# నెల్లూరు కబుర్లు

## చంద్రబాబు యాత్ర లేనట్లేనా?



రాష్ట్ర విభజన ప్రకటన తర్వాత తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తెలుగుజాతి ఆత్మ గౌరవయాత్ర పేరుతో బస్సుయాత్రను మొదలుపెట్టడం తెలిసిందే! రెండో విడతలో భాగంగా అక్టోబర్ మొదటి వారంలో ఆయన యాత్ర నెల్లూరుజిల్లాలో ఉండొచ్చని భావించారు. కాని ఇక్కడ పరిస్థితులు అనుకూలంగా లేవని తెలిసి రెండోవిడత యాత్రను ఉత్తరాంధ్ర జిల్లాలో పెట్టుకున్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు రసవత్తరంగా మారుతున్న తరుణంలో ఆయన యాత్ర ఇక జిల్లాలో ఉండే అవకాశాలు లేవు.

## కార్తీక సందడి మొదలైంది



కార్తీకమాసం మొదలైంది. శివుడికి ప్రీతికరమైన సోమవారం రోజే కార్తీక మాసం మొదలుకావడంతో నగరంలోని అన్ని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మూలస్థానేశ్వరస్వామి దేవస్థానంలో రుద్రాభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున వచ్చి శివయ్యను దర్శించుకున్నారు. అలాగే నగరంలోని అన్ని శివాలయాలు కార్తీక దీపాలతో కళకళలాడుతున్నాయి.

## తెలుగుయువత అధ్యక్షుడిగా బెజవాడ వంశీ

తెలుగుయువత జిల్లా అధ్యక్షుడిగా విడవలూరు మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన బెజవాడ వంశీకృష్ణారెడ్డిని నియమించారు. వంశీకృష్ణారెడ్డి గతంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసారు. ప్రస్తుతం విడవలూరు మండల పార్టీ అధ్యక్ష బాధ్యతలు చూస్తున్నారు. చురుకైన కుర్రాడు, మండలంలో మంచి పేరుంది. అందరినీ కలుపుకుపోయే గుణముంది. వంశీకృష్ణను సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బీద రవిచంద్రలు అభినందించారు.

## విజయా డైరీ డైరెక్టర్ల ఎన్నిక 12న

నెల్లూరులోని విజయా డైరీ డైరెక్టర్ల ఎన్నికను ఈనెల 12వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి సంద్యాల వరదారెడ్డి తెలిపారు. విజయా డైరీలో డైరెక్టర్లయిన ఏటూరి శ్రీనివాసులరెడ్డి, ముంగర రవీంద్రబాబు, కట్టా భవానీశంకర్‌రెడ్డి పదవీకాలం అక్టోబర్ నెలతో ముగిసిందని తెలిపారు.

డైరెక్టర్ల పదవులకు పోటీవుంటే ఈనెల 12వ తేది ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు.

## ప్రైవేట్‌పై పడ్డారు!

మహబూబ్‌నగర్ జిల్లా వోల్వోబస్సు సంఘటనతో మన జిల్లా రవాణాశాఖ అధికారుల్లో చలనం వచ్చింది. ఇటీవల ఒకరోజు నగరంలోని అన్ని ప్రైవేట్ ట్రావెల్ ఏజన్సీలపై పడ్డారు. వాళ్ల బస్సుల రూట్ పర్మిట్లు, ఇన్సూరెన్సులు, ఎఫ్‌సిలు, డ్రైవింగ్ లైసెన్సులను పరిశీలించారు. నిబంధనలను అతిక్రమించి తిరుగుతున్న 5ప్రైవేట్ బస్సులను సీజ్ చేసారు. ప్రైవేట్ బస్సులను నియంత్రించమని హైదరాబాద్ నుండే ఆదేశాలందాయి. దీంతో రవాణాశాఖవాళ్ళు దాడులు తీవ్రం చేసారు. ఇక్కడ దాడుల సంగతి తెలిసి కొన్ని ప్రైవేట్ ట్రావెల్స్ వారు తమ బస్సులను బెంగుళూరు, చెన్నై నగరాలలోనే నిలిపేసారు.

## ఇస్కాన్ మందిరంలో కార్తీక పూజలు

నెల్లూరు నగరంలోని కొండాయ పాలెం వద్ద వున్న ఇస్కాన్ మందిరంలో గత నెల 18వ తేది నుండి కార్తీక మాసపూజలు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా భక్తులకు నేతి దీపాలను ఉచితంగా అందిస్తున్నారు. దీపావళి పర్వదినం సందర్భంగా ఆదివారం రాత్రి భక్తులు కార్తీకదీపాలను వెలిగించి పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణ నామస్మరణంతో మందిరం శోభిల్లింది. ఉదయం నుంచి భజనలు నిర్వహించారు. ఇస్కాన్ మందిరం అధ్యక్షుడు సుఖ్‌దేవ్‌స్వామి భక్తులకు ఉపదేశించారు. అనంతరం నామ సంకీర్తనలు చేసి స్వామి వారికి హారతి ఇచ్చారు. ఇస్కాన్ భక్త బృందం, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా చేజర్ల

తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ఎంపికయ్యారు. రాష్ట్ర కమిటీ నుంచి నియామక ఉత్తర్వులు అందినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెంకటేశ్వరరెడ్డి 1991 నుంచి 1996 వరకు తెలుగు విద్యార్థి జిల్లా అధ్యక్షుడిగా, 2000 సంవత్సరం వరకు తెలుగు విద్యార్థి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, తెలుగు యువత రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, రాష్ట్ర కోఆర్డినేటర్‌గా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పని చేసినట్లు తెలిపారు.




శ్రీమతి వేమిరెడ్డి శ్యామలమ్మ

నిర్యాణము: 01.11.2013

శ్రద్ధాంజలి

అమర లోకాలకేగిన
ఆత్మీయమూర్తికి శ్రద్ధాంజలి ఘటిస్తూ...

దానగుణ సంపన్నుడు
ఆపన్నుల ఆపద్బాంధవుడు
వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారికి
వారి కుటుంబసభ్యులకు
ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

గ్రోసు గోపాలయ్య    వీరిశెట్టి హజరత్‌బాబు

మురళీకృష్ణ 70 గ్రూప్ ఆఫ్ హోటల్స్
నెల్లూరు.

PDF Compressor Free Version



# వెలుగులు చిందని దీపావళి

గతంలో దీపావళికి వారం, పది రోజుల ముందు నుంచే అన్ని వీధుల్లో సందడి నెలకొనేది. నగరంలోని ట్రంకురోడ్డు, కాపువీధి, చిన్నబజార్, పెద్దబజార్, స్టోన్‌హౌస్‌పేట తదితర ప్రాంతాల్లో టపాసుల అంగళ్ళతో కళకళలాడుతూ కొనుగోలు దారులతో కిక్కిరిసిపోయేవి. అన్నిరోడ్లు సందడిగా ఉండేవి. కాని నేడు ఆ పరిస్థితిలేదు. ఆ సందడి కనుమరుగైంది. దీనికి కారణం సమైక్య సమ్మె ప్రభావం ఓ వైపు, అన్ని వ్యాపారాల్లో మందకొడితో ఆర్థిక మాద్యం, భారీగా పెరిగిన బాణాసంచా ధరలు వెరసి దీపావళి పండుగను కళాకాంతులు లేకుండా చేసింది. దీపావళి పండుగ ఎప్పుడు వచ్చిందో... ఎప్పుడు పోయిందో తెలీలేదు. మూడురోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలవల్ల బాణాసంచా వ్యాపారంపై తీవ్రప్రభావం చూపింది. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా బాణాసంచా అమ్మకాలు భారీగా తగ్గాయి. దీపావళి సందర్భంగా నెల్లూరు జిల్లాలో సుమారు 2వేలకు పైగా బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసినట్లు సమాచారం. నగరంలో వీఆర్‌సి, వైయంసిఏ, ఆర్‌ఎస్‌ఆర్ స్కూలుతో పాటు గూడూరు, కావలి, సూళ్ళూరుపేట, వెంకటగిరి ప్రాంతాల్లో టపాసుల దుకాణాలు వెలిశాయి. గత ఏడాది దాదాపు 5కోట్లకు పైగా వ్యాపారం జరిగినట్లు సమాచారం. ఈ ఏడాది బాణాసంచా అమ్మకాలు, బాగా పడిపోయాయి. నిత్యావసర వస్తువుల ధరలు, కూరగాయలు, పెట్రోలు, డీజిలు, గ్యాసు తదితర ధరలు విపరీతంగా పెరగడంతో పేద మధ్య తరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడంతో దీపావళి పండుగ లేకుండా వెలవెలపోయింది.

# "మన బియ్యం"కు రెక్కలు

ఈ ఏడాది మే నెలలో "మన బియ్యం" పథకం అమలులోకి వచ్చింది. నెల్లూరుజిల్లాలో పండించిన బిపిటి, నెల్లూరు మసూరి తదితర నాణ్యమైన రకాల ధాన్యం నుంచి సేకరించిన బియ్యాన్ని నగర ప్రజలకు రేషన్‌షాపుల ద్వారా పంపిణీ చేయడమే ఈ పథకం లక్ష్యం. కాని ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, మరి కొంత మంది చేతివాటం అక్రమ వ్యాపారం చేసే వారికి వరంగా మారి రాష్ట్ర సరిహద్దులు దాటిపోతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో 7లక్షల 82వేల 592 రేషన్‌కార్డులున్నాయి. వీటిలో 6లక్షల 44వేల 96 తెల్లకార్డులు, 66వేల 140 అన్నపూర్ణ యోజన కార్డులు, 1056అన్నపూర్ణ కార్డులతో పాటు 71వేల 300ర్యాప్‌టాక్‌కూపన లబ్ధిదారులున్నారు. వీరందరికి 1883 చౌక దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ జరుగుతున్నాయి. మన బియ్యం పథకం ద్వారా మిల్లర్ల నుంచి నేరుగా పౌరసరఫరాలశాఖ బియ్యం కొనుగోలుచేసి చౌక దుకాణాలకు అందజేస్తోంది. కాని ఇక్కడ నుంచి తమిళనాడు, కర్ణాటక, తదితర రాష్ట్రాలకు సరఫరాచేసి అధిక ధరలకు మధ్యవర్తులు విక్రయిస్తున్నారు. నెల్లూరు నగరం స్టోన్‌హౌస్‌పేట ఈ అక్రమాల వ్యాపారానికి కేంద్రంగా మారినట్లు సమాచారం. ఇక్కడ నుంచి రోజూ 15 నుంచి 20 లారీలు బియ్యం ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నట్లు తెలిపారు. నిత్యం తనిఖీలు చేయాల్సిన తహాశీల్దార్లు, ఆర్డీఓలు పౌరసరఫరాల శాఖ అధికారులు డిప్యూటీ తహాశీల్దార్లు, దాని జోలికిపోక పోవడంతో పలు విమర్శలకు దారితీస్తున్నది.

# ఏసీబీ సిఐకి ఉత్తమ సేవా పతకం


సిఐ చంద్రమౌళి

నెల్లూరు ఏసీబీ సిఐగా పని చేస్తున్న సిహెచ్ చంద్రమౌళి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పతకం ప్రకటించింది. చంద్రమౌళి మూడున్నర సంవత్సరాలుగా నెల్లూరు ఏసీబీ సిఐగా పని చేస్తున్నారు. నెల్లూరు రెండవ నగర పోలీసుస్టేషన్లో ఏఎస్సైగా పని చేస్తున్న ఎం.బ్రహ్మానందం సేవలకుగాను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పతకం ప్రకటించింది.

# అమరజీవి త్యాగం వృధాపోదు

సింహపురి సమాచారం


అమరజీవికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవమైన ఈనెల 1న నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండు సమీపంలోగల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతర్జాతీయ వైశ్య సమాఖ్య ఉపాధ్యక్షులు కె.వి.చలమయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే ప్రజలందరికీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని కోరుతూ 58 రోజులు నిరాహారదీక్షచేసి ప్రాణత్యాగం చేసిన మహనీయులు పొట్టిశ్రీరాములు అని, కాని నేడు తెలంగాణాను ప్రత్యేక రాష్ట్రంగా కోరడంవల్ల ఆయన ఆత్మ క్షోభిస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ వైశ్య సమాఖ్య కార్యదర్శి తిరివీధి ప్రకాశ రావు మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో పొట్టి శ్రీరాములు విగ్రహం అసెంబ్లీహాలులో చిత్రపటం పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్రం విడిపోవటం కోసం రాజకీయ నిరుద్యోగ నాయకులు తెలంగాణా పోరాటం చేస్తున్నారని సమైక్యాంధ్రే ప్రజలందరికీ ఆమోద యోగ్యమని అన్నారు.

కార్యక్రమంలో అర్బన్ ఆర్యవైశ్య అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్, ఆపోపా మాజీ అధ్యక్షులు కటకం కోటేశ్వరరావు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు సోమశెట్టి సుబ్రహ్మణ్యం, ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్ కార్యదర్శి నూకల శేషయ్య, కోశాధికారి కొండా ప్రేమశంకర్ పాల్గొన్నారు.

# సింహపురి "రత్నం" జోష్ణవి

## -: ప్రపంచ యోగా పోటీల్లో 4 కాంస్య పతకాలు సాధించిన చిన్నారి :-





వరల్డ్ యోగా ఫెడరేషన్స్ ఫ్రెంచ్ యోగా అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ఐరోపా ఖండంలోని ఫ్రాన్స్ దేశ రాజధాని పారిస్‌లో గతనెల 11 నుంచి 19 వరకు జరిగిన 25వ ప్రపంచ యోగా ఛాంపియన్‌షిప్ పోటీల్లో నెల్లూరులోని రత్నం స్కూలు విద్యార్థిని జోష్ణవి నాలుగు పతకాలు సాధించి సింహపురి కీర్తిపతాకను ఫ్రాన్స్ వినువీధుల్లో ఎగురవేసింది. గత సంవత్సరం డిసెంబరులో పంజాబ్ రాష్ట్రంలోని హోషియాపూర్‌లో జరిగిన జాతీయస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ చూపిన యోగా క్రీడాకారులను ఫ్రాన్స్‌లో జరిగిన 25వ ప్రపంచ యోగా ఛాంపియన్‌షిప్ పోటీలకు యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎంపికచేసింది. భారతదేశం నుంచి ఈ అంతర్జాతీయ పోటీల్లో 14మంది క్రీడాకారులు పాల్గొనగా వారిలో మన నెల్లూరు ఆణిముత్యం ఏకాంబర జోష్ణవి ఎంపికై అండర్-17 విభాగంలో పాల్గొన్న వివిధ దేశాలకు చెందిన 100మంది క్రీడాకారులతో 6విభాగాల్లో పోటీపడి 4కాంస్య పతకాలు సాధించి భారతదేశ కీర్తిని చాటిచెప్పింది. యోగాసనాలు వ్యక్తిగత పోటీలతో పాటుగా ఆర్టిస్టిక్ యోగా, రిథమిక్ యోగా, ఆక్రోయోగా విభాగాల్లో ఈ పతకాలను గెలుచుకుంది. ఈనెల 24 నుంచి 29 వరకు భారతదేశంలోని జార్ఖండ్ రాష్ట్రంలో జరుగబోయే జాతీయ యోగాపోటీలో పాల్గొనేందుకు జోష్ణవికి వైల్డ్‌కార్డు ద్వారా నేషనల్ యోగా ఫెడరేషన్ ప్రవేశాన్ని కల్పించడం విశేషం. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని ఎం.సుజాత, వ్యాపారవేత్త వై.వెంకటేశ్వర్లుల ముద్దుబిడ్డ జోష్ణవి నెల్లూరు సరస్వతీనగర్‌లోని రత్నం హైస్కూలులో 7వతరగతి చదువుతూ యోగా గురువు లక్ష్మీనరసింహశాస్త్రి వద్ద యోగా శిక్షణ తీసుకుంది. సోమవారం ఏసిస్టేడియంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధికారి వి.రామ్మూర్తి, యోగా అసోసియేషన్ కార్యదర్శి సెల్వం, డీఎస్‌డిఓ యతిరాజ్‌లు జోష్ణవిని అభినందించారు.

# విగ్రహాలపై దాడులు దారుణం

గుంటూరు జిల్లాలోని పత్తిపాడు మండలం పుల్లడిగుంటలో ఎన్టీఆర్ విగ్రహానికి నిప్పుపెట్టిన ఘటనను నిరసిస్తూ ఆదివారం తెలుగునాడు విద్యార్థి సమాఖ్య(టిఎన్‌ఎస్‌ఎఫ్) అధ్యక్షులు తిరుమలనాయుడు ఆధ్వర్యంలో నెల్లూరు నర్తకి సెంటర్ ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల విగ్రహాల విధ్వంసానికి పాల్పడుతున్న విద్రోహులను కఠినంగా శిక్షించాలన్నారు. తెలుగు ప్రజలకోసం అహర్నిశలు శ్రమించిన నందమూరి తారకరామారావు విగ్రహాన్ని ధ్వంసంచేయడం దారుణమన్నారు. ఇలాంటి చర్య రాష్ట్రంలో ప్రతి తెలుగువాడు సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి అన్నారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్‌చేసారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అమ్మల్లా, మోను ప్రభాకర్, రవి, ప్రమోద్, వంశీకృష్ణ అఖిల్, దత్తుయాదవ్ నూతేటి తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఫర్నిచర్ మాల్
మినిబైపాస్‌రోడ్, నెల్లూరు.
• సరికొత్త, ప్రపంచస్థాయి మోడల్స్
• ఇంపోర్టెడ్ & ఇండియన్ ఫర్నిచర్
ఫైనాన్స్ సదుపాయము, ఆదివారం షాపు గలదు.



PDF Compressor Free Version



## పెద్దాసుపత్రి అధికారులపై ఎమ్మెల్యేల ఆగ్రహం



పెద్దాసుపత్రిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు ఆనం వివేకానందరెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి

నెల్లూరు నగరంలోని దొడ్ల సుబ్బారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొన్నేళ్ళుగా పారిశుధ్యం అధ్వానంగా ఉండడంపై నెల్లూరు రూరల్, నగర ఎమ్మెల్యేలు ఆనం వివేకానందరెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి ఆసుప్రతి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. మంగళవారం ఆసుప్రతిలోని పలు వార్డులను ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి ఆకస్మికంగా తనిఖీలు చేసారు. కాంట్రాక్టర్‌కు ఇచ్చిన పారిశుధ్యం కాంట్రాక్టు అనుమతి కాలం పూర్తైనప్పటికి మళ్ళీ అనుమతి ఇవ్వడం దారుణమన్నారు. ఇప్పటికైనా అతనిపై చర్యలు తీసుకోవాలని, అతని అగ్రిమెంటును రద్దు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కుక్కలు, పందులు ఆసుప్రతి ఆవరణంలో తిరుగుతుంటే ఏమి చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. ఇక్కడ ఇదే పరిస్థితి ఉంటే వచ్చే రోగులకు అదనంగా రోగాలు వస్తాయేతప్ప రోగం నయం కాదన్నారు. ఆ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చాట్ల నరశింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నెక్‌డే...



డా॥ బి.వి.రావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నెక్‌సభ్యులు

నెల్లూరు నవాబుపేట ముకుందాపురంలోని బాలాజీ & వీవీఎస్‌ఎన్ హేచరీ కార్యాలయంలో ఈనెల 6న నెక్ మాజీ జోనల్ ఛైర్మెన్ ఎన్.బలరామయ్యనాయుడు ఆధ్వర్యంలో భారతదేశ ఫౌల్ట్రీ పరిశ్రమ పితామహులు పద్మశ్రీ డా॥బి.వి.రావు 78వ జయంతి (నెక్‌డే) సభ జరిగింది. కోళ్ళ రైతులు, పరిశ్రమకు సంబంధించిన ప్రతినిధులు బి.వి.రావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. బి.వి.రావు ప్రతిభా ఉత్పత్తులతో భారత ఫౌల్ట్రీ పరిశ్రమ ఆధునికతను సంతరించుకొన్నదని పలువురు ఆయన ఉన్నతిని కొనియాడారు. ఈ సందర్భంగా పౌష్టికాహారమైన ఉడికించిన కోడిగుడ్లను ఉచితంగా పంపిణీచేసారు. కార్యక్రమంలో నెక్ లోకల్ కమిటీ ఛైర్మెన్ కె.రాఘవరావు, వైస్ ఛైర్మెన్ పి.వెంకట్రామయ్య, కమిటీ మెంబరు పి.శివరామయ్య, హేచరీ మేనేజర్ ఎన్.కిషోర్‌బాబు, హైటెక్ ఫార్మ యం.డి ఎన్.వి.రమణారెడ్డి, వెన్‌కాబ్ మార్కెటింగ్ మేనేజర్ డి.కృష్ణచైతన్య, శ్రీనివాస హేచరీ మార్కెటింగ్ మేనేజర్ సూరిబాబు, చికెన్ స్టాల్ చాంద్‌బాషా, జాఫర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమం దారి తప్పుతుందా?



కాంగ్రెస్ అధిష్టానం ఏకపక్షంగా రాష్ట్ర విభజన నిర్ణయం తీసుకున్నాక మిగిలిన రాజకీయపార్టీలు నిశ్చేష్టంగా ఉండిపోయాయి. కాంగ్రెస్ తలతిక్క నిర్ణయంతో ఆ పార్టీలకు తల తిరిగినంత పనయ్యింది. మీరు తెలంగాణ ఇస్తామంటే మాకు అభ్యంతరం ఏంటంటూ ప్రశ్నించిన పార్టీలకు కాంగ్రెస్ నిర్ణయంతో దిమ్మ తిరిగింది. 2009 డిసెంబర్‌లో కేంద్ర హోంమంత్రిగా వున్న చిదంబరం తెలంగాణ ప్రకటన చేసినప్పుడు ఆ పార్టీ ఈ పార్టీ అనే తేడాలేకుండా సీమాంధ్రలో వున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలంతా మూకుమ్మడిగా రాజీనామాలు చేసారు. కేంద్రం దిగొచ్చేలా చేసారు. కానీ ఈసారి దిగ్విజయ్‌సింగ్ రాష్ట్ర విభజన ప్రకటన చేసినప్పుడు సీమాంధ్ర నేతల్లో ఆ సమైక్యస్ఫూర్తి కొరవడింది. పదవులపై ప్రేమతో రాజీనామాలకు దొరక్కుండా ఎంపీలు, ఎమ్మెల్యేలు తప్పించుకుతిరగసాగారు. కేంద్రమంత్రులైతే సీమాంధ్ర ద్రోహులయ్యారు.

ఈ పరిస్థితుల్లో సీమాంధ్రలో సమైక్యాంధ్ర ఉద్యమానికి తెరతీసింది ఏ.పి. ఎన్జీఓలే! వీరి తర్వాత ఒక దాని తర్వాత ఒకటి రాజకీయపార్టీలు సమైక్యాంధ్ర బాట పట్టాయి. పలువురు ప్రజాప్రతి నిధులు రాజీనామాలకు దిగారు. ఏ.పి ఎన్జీఓల ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది. రాష్ట్ర చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో 2నెలల పాటు నిరాటంకంగా సాగింది. రెండు నెలల జీతాలు లేకున్నా ఉద్యోగులు దీక్ష సడలకుండా ఉద్యమంలో పాల్గొన్నారు. సమైక్యాంధ్ర ఉద్యమం ఈ స్థాయిలో జరగడంలో ప్రధానపాత్రధారి ఏపిఎన్జీఓ అధ్యక్షుడు అశోక్‌బాబు. రాష్ట్ర విభజన ప్రకటన వెలువడకముందు కేవలం ఎన్జీఓలకు మాత్రమే ఆయన తెలుసు. విభజన ప్రకటన వచ్చాక గల్లీ నుండి ఢిల్లీ దాకా ఆయన అందరికీ తెలిసిపోయాడు. సమైక్యాంధ్ర ఉద్యమంలో చాలా కీలకపాత్ర పోషించారు. ఎన్జీఓలను ఏకతాటిపై నడిపించాడు. సమైక్యాంధ్ర ఉద్యమానికి అన్ని వర్గాల మద్దతు కూడగట్టాడు.

హైదరాబాద్‌లో నిలబడి తెలంగాణ వాళ్లను ఎదుర్కోవడం ఆషామాషీ విషయం కాదు. కాని అశోక్‌బాబు ఆ తెగువ చూపించారు. గతంలో ఎప్పుడూ ఆయనకు వేదికలెక్కి ఉపన్యసించిన అనుభవం లేదు. కాని సమైక్యాంధ్ర ఉద్యమంతో ఆ అవసరం వచ్చింది. వాక్చాతుర్యం లేనప్పటికి విషయాన్ని కుండబద్దలు కొట్టినట్లు చెప్పాడు. తెలంగాణ వాళ్ల నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చినప్పటికి హైదరాబాద్ ఎల్.బి.స్టేడియంలో ఏపి ఎన్జీఓల సభను దిగ్విజయంగా జరిపించాడు. మూడునెలల క్రితం వరకు కూడా ఎవరికీ పెద్దగా తెలియని అశోక్‌బాబు, ఈరోజు అందరి దృష్టిలో పెద్ద ఉద్యమనాయకుడయ్యాడు.

ఇంతవరకు బాగానేవుంది. ఉద్యమం సమయంలో అశోక్‌బాబు రాజకీయాల్లోకి వస్తాడని, రాజకీయపార్టీ పెడతాడనే ప్రచారం వచ్చింది. తనకు అంత శక్తి లేదని, తనకు ఆ ఆలోచన లేదని చెప్పారు. అయితే ఈమధ్య ఆయన కేంద్రం దిగిరాకుంటే ఆరుకోట్ల మంది జనం తన వెనుక వున్నారని, తాను కూడా రాజకీయ ఆలోచన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఉద్యమం వేరు... రాజకీయం వేరు. అశోక్‌బాబు దీనిని గుర్తించాలి. అన్నా హజారే అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తే దేశంయావత్తు ఆయన వైపు నిలిచింది. అదే హజారే రాజకీయపార్టీ పెడతానంటే పక్కనున్న వాళ్లంతా పత్తా లేకుండా పోయారు. ఇక్కడ ఉద్యమాలకు విలువ వుంటుందిగాని రాజకీయపార్టీలకు కాదు. ఉద్యమాన్ని వేదికగా చేసుకుని రాజకీయ ప్రస్థానం ప్రారంభించాలనుకోకూడదు. ఈరోజు సమైక్యాంధ్ర ఉద్యమానికి సారథ్యం వహిస్తున్నాడు కాబట్టి సీమాంధ్ర ప్రజలంతా అశోక్‌బాబుకు మద్దతునిస్తున్నారు. అదే అశోక్‌బాబు ఒక రాజకీయ పార్టీని ఎంచుకుంటే ప్రజలు ఎందుకు అనుసరిస్తారు? సమైక్యాంధ్ర ఉద్యమ లక్ష్యం రాష్ట్ర విభజనను అడ్డుకోవడం. అశోక్‌బాబు ఉద్యమనాయకుడిగా అది సాధించగలడే గాని రాజకీయనాయకుడిగా కాదు. ఇది ఆయన గుర్తించాలి.



కార్తీకమాసం సందర్భంగా నెల్లూరులోని ఇస్కాన్ మందిరం వద్ద ఈ నెల 4న గోపూజ నిర్వహిస్తున్న ఇస్కాన్ ప్రతినిధి డాక్టర్ సుఖదేవస్వామి, భక్తులు




## శ్రద్ధాంజలి

మంచిని పంచుతూ మానవత్వాన్ని పెంచుతూ
పదిమంది సంతోషాన్ని కోరుతూ
అందరూ ఆనందంగా ఉండాలని
అనునిత్యం ఎన్నో మంచి పనులు చేస్తున్న
సేవాతపస్వి
**శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారి**
మాతృమూర్తి
**శ్రీమతి వేమిరెడ్డి శ్యామలమ్మ గారి**
ఆకస్మిక మృతికి చింతిస్తూ.. ఆమె పవిత్ర ఆత్మకు
శాంతిచేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...

**ఎస్.కె. రియాజ్ బాషా**

**రియాజ్ హైదరాబాద్ హైరర్స్, నెల్లూరు.**

PDF Compressor Free Version



# సత్వరన్యాయం.. సంతృప్తికర న్యాయం.. లోక్‌అదాలత్ ధ్యేయం!

లోక్‌అదాలత్ అంటే ప్రజాన్యాయ పీఠం. అధికార, అనధికార ప్రముఖులతో కూడిన కమిటీలు ఆయా కేసుల్లో ఇరు పక్షాల వారిని విచారించి కేసు పూర్వాపరాలు, రికార్డులు పరిశీలించి సుహృద్భావ వాతావరణంలో చర్చించి ఆమోద యోగ్యమైన పరిష్కారాన్ని, ఒప్పందాన్ని కుదిర్చి ఆ మేరకు తీర్పు ఇవ్వడమే లోక్ అదాలత్ ముఖ్యపాత్ర. లోక్‌అదాలత్ ఇచ్చిన తీర్పు సివిల్‌కోర్టు తీర్పుతో సమానం. దీనిపై అప్పీలుకు అవకాశమే ఉండదు. లోక్‌అదాలత్ తీర్పు అంతిమ తీర్పుగా పరిగణిస్తారు. కేసుకు సంబంధించి ఇరుపక్షాలవారు లోక్‌అదాలత్ తీర్పుకు కట్టుబడి ఉండాలి.

కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల్లో ఇరుపక్షాల వారు తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించమని కోరినప్పుడు, లేదా ఏ ఒక్క పార్టీ వారైనా కోరినపుడు, ఆకేసు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించవచ్చునని కోర్టులో భావించినపుడు ఆ కేసులను సంబంధిత లోక్ అదాలత్‌కు పంపిస్తారు.

లోక్‌అదాలత్‌ల ద్వారా ఖర్చు లేకుండా, తక్కువకాలవ్యవధిలో కేసులు పరిష్కరించుకోవచ్చు. లోక్‌అదాలత్ తీర్పు అంతిమతీర్పు కాబట్టి ఎలాంటి కాలయాపనకు అవకాశం లేదు. లోక్‌అదాలత్‌ల ద్వారా భార్యాభర్తల మధ్యగల వివాహ సంబంధమైన వివాదాలు, మనోవర్తి, విడాకులు, అత్తింటివారి ఆరళ్ళు, పిల్లల మనోవర్తి తదితర అన్ని రకాల సివిల్ కేసులు, భూవివాదాల కేసులన్నీ ఫీజులు, ఖర్చులు లేకుండా, శాశ్వతమైన పరిష్కారం పొందవచ్చు.

లోక్‌అదాలత్ వల్ల చాలా లాభాలున్నాయి. నిత్యం కోర్టు గడపలను తొక్కకుండా, మానసిక అశాంతికి గురికాకుండా తమ కేసులను తామే పరిష్కరించుకునే సౌలభ్యాన్ని లోక్‌అదాలత్ ద్వారా న్యాయ వ్యవస్థ కల్పించింది. తమ వాజ్యం కోర్టులో దీర్ఘకాలం పెండింగ్‌లో వుండకుండా లోక్‌అదాలత్ ద్వారా ఇప్పుడు చాలామంది పరిష్కరించుకుంటున్నారు.

లోక్‌అదాలత్ గురించి అవగాహన కల్గించుకుంటే సత్వర న్యాయం కావాలనుకునే వారికి ఇది సముచిత వేదిక.

**మన చట్టాలు...**

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్రజా ప్రాముఖ్యంగల కేసులను కూడా చేపడుతుంది. పోలీసులు, అరాచకశక్తుల పీడిత బాధితులు, వరకట్న చావులు, అత్యాచారాలకు గురైన మహిళలు, పారిశ్రామిక కాలుష్యం, నీటికాలుష్యం, శబ్దకాలుష్యం వల్ల బాధపడే బాధితుల కేసులు, కేసు రిజిష్టరు చేయకుండా పోలీసులు చేసే నిర్లక్ష్యం, ఏదైనా ఫిర్యాదుపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేసే అధికారులపై ఉత్తరం ద్వారాగాని, టెలిగ్రాం ద్వారాగాని తెలియజేస్తే వాటిని రిట్ పిటిషన్లుగా స్వీకరిస్తారు. పోలీసులు లేక అరాచకశక్తులు ఎవరినైనా అక్రమంగా నిర్బంధిస్తే, ఈ విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకువస్తే ఆ కేసులు కూడా ప్రజా ప్రాముఖ్యంగల కేసుగా పరిగణించి అక్రమ నిర్బంధంలో ఉన్న వారిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఈ విషయాల్లో బాధితులు న్యాయసహాయం కోసం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికిగాని, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, హైకోర్టు భవనాలు హైదరాబాదు-500066 వారికిగాని దరఖాస్తు చేసుకోవచ్చు.

### షెడ్యూలు జాతులు, తెగలు, అత్యాచార నిరోధక చట్టం

షెడ్యూలు జాతులు, తెగలు, ఆర్థిక విద్యారంగంలో సమాన అవకాశాలు పొందేందుకు, సామాజిక న్యాయం చేకూర్చేందుకు, ధనిక వర్గాల వారి అత్యాచారాల నుండి రక్షించుకొనేందుకు ఏర్పాటు చేయబడ్డ చట్టం ఈ షెడ్యూలు జాతుల, తెగల అత్యాచార నిరోధక చట్టం. న్యాయపరమైన హక్కులకు భంగం కలిగిస్తే, అసత్య నేరారోపణల్లో దావాల్లో ఇరికిస్తే వారి సార్వజనిక హక్కులకు భంగం కలిగిస్తే ఈ చట్టం క్రింద నేరుగా పరిగణిస్తారు. షెడ్యూలు జాతులు, తెగల వారిని అంటరాని వారిగా పరిగణించి అవమానపరిస్తే కులం పేరుతో దూషిస్తే ఈ చట్టం ప్రకారం శిక్షార్హులవుతారు.

<u>సంవత్సరాల తరబడి వాయిదాలు. వేల నుండి లక్షల రూపాయల్లో న్యాయవాదుల ఫీజులు ఫలితంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి రూపొందించిన విభాగమే లోక్‌అదాలత్.</u>



### వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తే...

వ్యక్తిగత స్వేచ్ఛ భారత పౌరునికి రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కు. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తే నేరం. ఆ విధంగా భంగం కలిగించిన వారు శిక్షార్హులవుతారు. ప్రభుత్వంగాని, పోలీసులుగాని, తగిన కారణం లేకుండా ఏ భారత పౌరుడ్ని నిర్బంధించరాదు. ఆవిధంగా ఏవ్యక్తయినా నిర్బంధానికి గురైతే, అట్టి వారికి సంబంధించిన వారెవరైనా రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించవచ్చు. తగిన కారణంపై ఏ వ్యక్తినైనా నిర్బంధిస్తే ఆ వ్యక్తిని అధికారులు 24గంటల్లోగా సంబంధిత న్యాయస్థానం ముందు ఖచ్చితంగా హాజరుపర్చాలి. ఆవిధంగా హాజరుపరచకపోతే అది అక్రమ నిర్బంధానికి గురైన వారికి సంబంధించిన వ్యక్తులు మొదటి తరగతి మేజిస్ట్రేట్ కోర్టునుగాని, జిల్లా కోర్టునుగాని, ఆశ్రయించి విడుదలకుగాని, సెర్చివారెంటుగాని పొందే అవకాశం వుంది. అంతేకాదు నిర్బంధించబడిన వ్యక్తి తనను ఎందుకు ఏ నేరంపై నిర్బంధించినది తెలుసుకునే హక్కువుంది. అలాగే నిర్బంధించిన అధికారి ఎందుకు నిర్బంధించినది తెలిపే బాధ్యత వుంది. నిర్బంధంలో వున్న వ్యక్తిని ఏలాంటి హింసకు గురి చేయరాదు. అలా చేస్తే అది నేరం కాబట్టి ఆ అధికారి శిక్షార్హుడవుతాడు. నిర్బంధంలోకి తీసుకున్న ప్రతి వ్యక్తిని నేరస్తుడిగా భావించకూడదు. ఆవ్యక్తిపై అభియోగం రుజువైనప్పుడే శిక్షార్హులవుతారు. తగిన విచారణ లేకుండా ఏ వ్యక్తిని శిక్షించరాదు. విచారణ అయ్యేంత వరకు స్వేచ్ఛగా ఉండటానికి బెయిల్ కోరవచ్చు. అట్టివారు న్యాయ సహాయం పొందేందుకు అర్హులు. సాధారణంగా చిన్న తరహా నేరాలలో, కేసు విచారణ సమయంలో బెయిల్‌పై విడుదల అయ్యేందుకు వీలుంటుంది. అయితే విచారణ సమయంలో న్యాయస్థానం ముందు ప్రతి వాయిదాకు హాజరవుతానని న్యాయస్థానం అంగీకారం మేరకు జామీనుదారులతో సహా పూచీ ఇవ్వాల్సి వుంటుంది. బెయిల్ పొందిన ముద్దాయి పరారైతే పూచీవున్న జామీనుదారులు పూచీకత్తులో ఉదహరించిన సొమ్మును కోర్టుకు చెల్లించాల్సి వుంటుంది.

ఏ పౌరుడైనా తనను అన్యాయంగా నిర్బంధంలోకి తీసుకోబోతున్నారని గ్రహిస్తే సెషన్స్ కోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పొందటానికి అవకాశముంది.

### మనోవర్తి(భరణం)

ఎవరైనా స్త్రీ, భర్త నిరాదరణకో, నిర్లక్ష్యానికో గురైతే ఆమె పోషణార్థం నెలనెలా భర్త చెల్లించే మొత్తాన్ని మనోవర్తి లేదా భరణం అంటారు. భరణం పొందడానికి భార్య మాత్రమే కాదు, బిడ్డలు, తల్లిదండ్రులు కూడా అర్హులే. భరణం కొరకు సివిల్ కోర్టుల్లో కేసులు వేసేందుకు అవకాశముంది. కాని భరణం కేసులను సకాలంలో వెంటనే పరిష్కరించడానికి ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 125 ఉద్దేశించబడింది. ఈ సెక్షన్ ప్రకారం భర్తల నిరాదరణకు గురైన భార్యలు, భర్తల నుండి అనాథలు, నిస్సహాయులు, దిక్కులేని తల్లిదండ్రులు(కొడుకు లేదా కూతురు) నుండి అవసరమైన ఆర్థిక సహాయం పొందేందుకు చట్టపరిధిలో అవకాశం కల్పించబడింది.

ఏ వ్యక్తయినా తగినంత రాబడి ఉండి కూడా భార్యనుగాని, బిడ్డలనుగాని, తల్లిదండ్రులనుగాని పోషించడానికి నిరాకరించిన, నిర్లక్ష్యం చేసినా ఆ వ్యక్తి నుండి వారు భరణం పొందవచ్చు. ఈ విషయంపై కోర్టువారు సంబంధిత విషయాలను పరిశీలించి, అవతలి వ్యక్తి యొక్క ఆస్తులు, ఆదాయం, ఇవతలి వ్యక్తుల యొక్క వయసు మొదలగు విషయాలను పరిగణలోకి తీసుకుని భరణం మొత్తాన్ని నిర్ణయిస్తారు. అలా నిర్ణయించిన భరణం సెక్షన్ 125 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం నెలకు ఒక వ్యక్తికి 500రూపాయలు మించకూడదు. ఇరు పక్షాల వారి ఆదాయ, వ్యయాలు, బాధ్యతలు మొదలైన ఎన్నో అంశాలను కోర్టు వారు పరిగణనలోకి తీసుకుంటారు. భరణం మంజూరైన తర్వాత పరిస్థితుల్లో మార్పు వస్తే, ఇరుపక్షాల్లో ఎవరైనా రుజువులతో కోర్టు వారికి ధృవపరచగలిగితే మొదట మంజూరు చేసిన మొత్తాన్ని కోర్టు వారు మార్చడానికి అవకాశముంది. తాత్కాలిక భరణాన్ని కూడా కోర్టు వారు మంజూరు చేయవచ్చును.

### న్యాయసహాయం

భరణం కోరుతున్న వారు కేసు వేసేందుకు తగిన ఆర్థికస్థోమత లేకపోతే వారు సంబంధిత జిల్లా న్యాయ సేవాధికారసంస్థ, జిల్లా కోర్టు భవనాల వారికి దరఖాస్తు చేసుకుంటే వారికి నిబంధనలు మేరకు తగిన న్యాయసహాయం అందించబడుతుంది. స్త్రీలు, పిల్లలు ఎటువంటి ఆదాయ పరిమితులు లేకుండా న్యాయ సహాయం పొందడానికి అర్హత కలిగి ఉంటారు.

## గందరగోళం

(మొదటిపేజీ తరువాయి)

లేకుంటే తెలంగాణబిల్లు ఆమోదం పొందదు. ముందు 371(డి)కి మూడింట రెండొంతుల మెజార్టీ కావాలంటే బీజేపీ తప్పనిసరిగా మద్దతు తెలపాల్సిందే! సీమాంధ్రకు అన్యాయం చేస్తున్న పార్టీగా కాంగ్రెస్‌కు ముద్రపడిపోగా, సీమాంధ్ర కోసం పోరాడుతున్న పార్టీగా వైకాపా గుర్తింపు పొందింది. ఈ బ్యాడ్‌బ్రాండ్ మాకు అవసరమా అనే ఆలోచనలో కాంగ్రెస్ పడింది. మాకెందుకొచ్చిన ఖర్మ... మళ్ళీ అన్నిపార్టీల అభిప్రాయాలు తీసుకుంటే, వాటినే ప్రజల ముందు పెట్టొచ్చు. మెజార్టీ పార్టీల అభిప్రాయాన్ని బట్టిపోతే సరిపోతుందనుకుంది. ఈ ప్రక్రియలో జీఓఎంకు నివేదికలు పంపాలని కోరింది. దీనిపై అన్ని పార్టీలు స్పందించలేదు. మళ్ళీ అఖిలపక్ష భేటీ ఉంటుంది. ఏ పార్టీలు తెలంగాణకు అనుకూలమో, ఏ పార్టీలు వ్యతిరేకమో బహిరంగ పరచడానికే ఈ అఖిలపక్ష నాటకం. ఆల్‌రెడీ విభజన నిర్ణయం తీసుకున్నాక అఖిలపక్షం ఏంటంటూ కొన్ని పార్టీలు ప్రశ్నిస్తున్నాయి. తాజాగా ఎంఐఎం రాయలతెలంగాణ అంశాన్ని తెరమీదకు తెచ్చింది. అనంతపురం, కర్నూలు జిల్లాలతో కూడిన రాయల తెలంగాణ ప్రతిపాదన మళ్ళీ చర్చల్లోకి రావడంతో సమస్య దారితప్పే అవకాశముంది. దీంతో కాలయాపనకు అవకాశం దొరికింది. సీమాంధ్ర సమస్యలను పరిష్కరించాకే తెలంగాణపై ముందుకెళ్లాలంటూ మెజార్టీ పార్టీలు డిమాండ్ చేస్తున్న తరుణంలో తెలంగాణ మరోసారి తెరమరుగు కాక తప్పదనిపిస్తుంది.

### రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు దుండిగం విద్యార్థి

దగదర్తి మండలం దుండిగంలోని జడ్పీ హైస్కూల్ విద్యార్థి పి.సురేష్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నీకి అండర్-14 విభాగంలో ఎంపికయినట్టు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్ తెలిపారు. విద్యార్థి సురేష్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

## విశ్వవిహారం

(మొదటిపేజీ తరువాయి)

చేరగానే నిప్పులు చిమ్ముకుంటూ నింగికెగసింది పిఎస్ఎల్‌వి-సి25. ఇస్రో తనపై పెట్టుకున్న ఆశలను సగర్వంగా నింగిలోకి తీసుకెళ్లి నిలబెట్టింది.

ఇప్పటికే చంద్రుడిపై అధ్యయనంతో అంతరిక్ష ప్రయోగాలలో అగ్రరాజ్యాలకు తీసిపోమని నిరూపించిన 'ఇస్రో' ఆ పరంపరలో మరో ముందడుగు వేసింది. అంగారక గ్రహంపై అధ్యయనానికి ఇస్రో తొలిసారిగా చేపట్టిన ప్రయోగం విజయవంతమైంది. అంగారకగ్రహ అధ్యయానికిగాను 5వ తేదీ పిఎస్ఎల్‌వి-సి25 రాకెట్‌ను ప్రయోగించారు. దీనిద్వారా 1337కిలోల బరువుగల 'మంగళయాన్' ఉపగ్రహాన్ని భూకక్ష్యలో ప్రవేశపెట్టారు. ప్రయోగించిన తర్వాత సరిగ్గా 44.19 నిముషాలలో ఉపగ్రహం నిర్దేశిత కక్ష్యలోకి చేరింది. రాకెట్‌లోని 4దశలు విజయవంతంగా పూర్తయ్యాయి. నాలుగోదశ విజయవంతం కాగానే శాస్త్రవేత్తల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఒకర్నొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మంగళయాన్ 25రోజులపాటూ భూమి చుట్టూ పరిభ్రమిస్తుంది. డిసెంబర్ 1వ తేదీన అంగారకగ్రహంవైపు ప్రయాణం మొదలుపెడుతుంది. 40కోట్ల కిలోమీటర్ల దూరాన్ని 300రోజుల్లో చేరుకుని అంగారకగ్రహంపై తన పరిశోధనలను మొదలుపెడుతుంది.

ఇస్రో గతంలో చంద్రయాన్-1 ఉపగ్రహాన్ని ప్రయోగించినప్పటికీ అది పాక్షిక విజయమే సాధించింది. అయితే దానికన్నా అరుణగ్రహం ప్రయోగం ప్రతిష్టాత్మకమైంది. ఇప్పటివరకు అమెరికా, యూరప్, రష్యాలు మాత్రమే అంగారకుడిపైకి ఉపగ్రహాలను ప్రయోగించాయి. ఇప్పుడు అంగారకుడిపై పరిశోధనలలో భారత్ నాలుగో దేశమైంది. 44.5మీటర్ల పొడవైన పీఎస్ఎల్‌వి-సి25 రాకెట్ ప్రయోగానికి మొత్తం 450కోట్లు ఖర్చయ్యింది. ఈ రాకెట్‌లో అత్యంత శక్తివంతమైన ఎక్సెల్ స్ట్రాపాన్ బూస్టర్‌లను వినియోగించారు. మూడుదశల రాకెట్ ప్రయోగం విజయవంతమైన తర్వాత నాలుగోదశ అందరిలోనూ ఉత్కంఠ రేపింది. 1600 సెకండ్ల పాటూ నాలుగోదశ ప్రయోగం జరిగింది. దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో నలంద, యమున నౌకల మీద ఏర్పాటుచేసిన రాడార్ ట్రాకింగ్ వ్యవస్థ అద్భుతంగా పనిచేయడంతో ఎక్కడా తడబాటు లేకుండా ప్రయోగం విజయవంతమైంది.

'మంగళయాన్' తొలిదశను దాటింది. డిసెంబర్ 1వ తేదీ అర్ధరాత్రి నుండి అంగారకుడివైపు ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. 2014సెప్టెంబర్ 24వ తేదీకి ఇది అంగారకుడి కక్ష్యలోకి ప్రవేశించే అవకాశముంది.

అంగారక ప్రయోగం ఇస్రో శాస్త్రవేత్తల ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. భవిష్యత్తులో మరిన్ని ప్రయోగాలకు ప్రోత్సాహాన్నిచ్చింది. అద్భుతమైన అంతరిక్ష ప్రయోగాలతో భారత దేశ కీర్తిపతాకను ఎగురవేసిన 'ఇస్రో' శాస్త్రవేత్తల బృందానికి 'లాయర్' అభినందనలు.

PDF Compressor Free Version



# "నిద్ర"

కందిపాటి గోపాలరావు
నెల్లూరు. 96521 74640.

చడీచప్పుడు లేకుండా
కొబ్బరికాయలోకి
నీళ్ళొచ్చి చేరినంత మిస్టరీగా,
దొంగ
తాడు సాయంతో
ఇంట్లోకి దిగినట్టు
ఊపిరి దారులెమ్మట
వొంట్లోకి చొరబడుతుంది.
రోజు రాజేసిన
నిప్పునార్పి
పరుగు కాజేసిన
నెమ్మదిని తట్టిలేపి
కలల జాబిలి వండివార్చే
వెండివెన్నెల బువ్వని తినిపిస్తుంది.
నయాగరాని ఊయల చేసి
హిమాలయాన్ని కోయిల చేస్తుంది
ఈ లోకంలో అందనివి
పొందలేనివి
తన ఒడిలోకి జారి అందుకోవచ్చన్నట్టు.

ఒత్తిడి చిత్తడిలో తడుస్తూ
ఆరాటాల పోరాటాల్లో నలుగుతూ
నిద్రకు దూరం కాకండి
నిద్ర అమ్మలాంటిది
అమ్మకానికి వీలుకానిది.

# డబుల్‌స్పీడ్‌తో వెళ్ళిన రాకెట్

గల్పిక

అది నెల్లూరుజిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం. తన ఛాంబర్‌లో ఇస్రో ఛైర్మెన్ రాధాకృష్ణ కూర్చుని వున్నారు. ఆయనతో పాటు మాజీఛైర్మెన్ కస్తూరి రంగన్, షార్ డైరెక్టర్ యం.వై.యస్.ప్రసాద్, ఇతర శాస్త్రవేత్తలు కూర్చుని వున్నారు. అంతలో రాధాకృష్ణ సెల్‌ఫోన్ రింగయ్యింది. అవతల నుండి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ... పీఎస్ఎల్‌వి-సి25 అంగారక రాకెట్ ప్రయోగానికి అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయా అని అడిగాడు. అందుకు రాధాకృష్ణన్... అన్ని ఏర్పాట్లు చేసాం సార్. రాకెట్ నమూనాకు తిరుమలలో శ్రీవారి పాదాలచెంత పూజలు చేయించాము. చెంగాళమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నాము. రాహు కాలం, యమగండం చూసి అవేవీ అడ్డురాకుండా ముహూర్తం పెట్టాము. రాకెట్‌కు ఏ దేశంవాళ్ళ దిష్టి తగలకుండా దిష్టియంత్రం కూడా కట్టాము. నాలుగు స్ట్రాపాన్ ఇంజన్‌లకు పసుపు, కుంకుమ పెట్టి నిమ్మకాయలు కూడా కట్టాము. నిన్న అమావాస్య కదా... ల్యాంచ్‌ప్యాడ్ వద్ద రాకెట్‌కు గుమ్మడికాయ దిష్టి కూడా తీసాము. నెల్లూరు నుండి వాస్తుబ్రహ్మ వాస్తు రామచంద్రను పిలిపించి వాస్తు చూపించి ఆయన చెప్పిన దిక్కులోనే రాకెట్‌ను లాంచ్‌ప్యాడ్‌కు కట్టేసాము అని చెప్పాడు. అప్పుడు ప్రణబ్‌ముఖర్జీ... ఓకే వెరీగుడ్, మీ రాకెట్‌కు మా కలకత్తా కాళికామాత ఆశీస్సులు కూడా వుంటాయని శుభాకాంక్షలు తెలిపి ఫోన్ పెట్టేసాడు. ఆయన ఫోన్ పెట్టాక రాధాకృష్ణన్ వుండి... రాష్ట్రపతే ఫోన్ చేసి రాకెట్ ప్రయోగం గురించి వాకబుచేసారు... అంటే మన అంగారక యాత్ర మీద వాళ్ళు ఎంతగా ఆశలు పెట్టుకున్నారో అర్థమవుతుంది. మనం ఎలాగైనా ఈ రాకెట్ ప్రయోగాన్ని విజయవంతం చేయాలి... కాని నాకు ఏదో మనసులో కీడు శంకిస్తుంది. క్రితంసారి కరెక్ట్‌గా రాకెట్ ప్రయోగించే సమయానికి ఇంజన్‌లో ఆయిల్ లీకై నిలిపేసాం. ఈసారి కూడా అలా జరిగితే పరువుపోతుందన్నాడు. దానికి ఎంవైఎస్ ప్రసాద్... ఈసారి ముందుగానే లీకులను గమనించి వాటి దగ్గర తారుతో అతికిస్తే సరి అని చెప్పాడు. అంతలో రాధాకృష్ణన్ ఫోన్ రింగయ్యింది. ఆయన ఫోన్ ఎత్తాడు. అవతల నుండి ప్రధాని మన్మోహన్ సింగ్... రాకెట్ ప్రయోగం ఎంతవరకు వచ్చిందని అడిగాడు. ప్రణబ్‌ముఖర్జీకి చెప్పినట్లే... ఎక్కడెక్కడ పూజలు చేసింది, శాంతి హోమాలు చేసింది వంటి వివరాలన్నీ రాధాకృష్ణన్ చెప్పాడు. మీరు రాకెట్ ప్రయోగం గురించి మేడమ్ సోనియాకు చెప్పారా? అని మన్మోహన్‌సింగ్ అడిగాడు. మేం చెప్పలేదు సార్ అని రాధాకృష్ణన్ అన్నాడు. దానికి మన్మోహన్‌కు చిర్రెత్తుకొచ్చి... మీరు ఇండియాలో వున్నామనుకుంటున్నారా, ఏ అమెరికాలోనో, అర్జెంటీనాలోనో వున్నారనుకుంటున్నారా... మీరు సంప్రదాయాలను విస్మరిస్తున్నారు. మనం ఏ పనిచేసే ముందైనా సోనియా గాంధీ, ఆమె కొడుకు రాహుల్‌గాంధీల పర్మిషన్ తీసుకోవాలి. అలా తీసుకోకుండా చేస్తే చాలా అనర్థాలు జరుగుతాయి. ఉదాహరణకు నన్నే తీసుకోండి, రాహుల్‌కు చెప్పకుండా నేరచరితుల ఆర్డినెన్స్ తయారు చేసాం... రాహుల్ దానిని నాన్సెన్స్ అన్నారు. మేం మారు మాట్లాడకుండా రాష్ట్రపతి వద్దనున్న బిల్లును తిరిగి తెప్పించి చించి చెత్తబుట్టలో వేసాము... మేం బిల్లును కాబట్టి వెనక్కి తెప్పించగలిగాము... అదే మీరైతే... రాహుల్‌కు కోపమొచ్చి వదిలిన రాకెట్‌ను తిరిగి తెప్పించమంటే తెప్పిస్తారా? కాబట్టి సమయస్ఫూర్తితో వ్యవహరించండి. రాహుల్ పర్మిషన్ తీసుకోండి. ఇంకా మా హెల్ప్ ఏమన్నా కావాలా అని అడిగాడు. దానికి రాధాకృష్ణన్ వుండి... ఈ రాకెట్‌ను అంగారక గ్రహం పై పరిశోధనలకు పంపిస్తున్నాం. ఫెయిలైతే ఎక్కడ పరువుపోతుందోనని బెంగగా వుందని చెప్పాడు. అందుకు మన్మోహన్... మీరేం వర్రీ కాకండి... ఇలాంటి సమస్యలన్నింటిని చూసుకోగల గండరగండడు, స్టైల్ ఆఫ్ సింహపురి, నెల్లూరురూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి రేపు మీ వద్ద కొస్తాడు. రాకెట్ ప్రయోగాన్ని విజయవంతం చేసే బాధ్యత ఆయనే చూస్తాడు. మీ సమస్య ఏమిటో ఆయనకు ఫోన్‌చేసి చెప్పండని చెప్పి మన్మోహన్ ఫోన్ పెట్టేసాడు.

ప్రధాని మాటలతో రాధాకృష్ణన్‌కు కొంత ధైర్యం వచ్చింది. ఆయన చెప్పినట్లే రాధాకృష్ణన్ వివేకాకు ఫోన్ చేసాడు. రాకెట్ ఎగరదేమోనన్న ఆందోళనను వివేకాతో వ్యక్తం చేసాడు. దానికి వివేకా... మీరేం భయపడవద్దు నేనున్నానంటూ అభయమిచ్చాడు.

★★★★★

నవంబర్ 5వ తేదీ మధ్యాహ్నం 12గంటలయ్యింది. వివేకా అప్పుడే షార్ సెంటర్‌కు చేరుకున్నాడు. రాధాకృష్ణన్, ఇతర షార్ శాస్త్రవేత్తలు వివేకాను ఆహ్వానించారు. ఛైర్మెన్ ఛాంబర్‌లో కూర్చున్నాక రాధాకృష్ణన్ తమ సమస్యను చెప్పుకొచ్చాడు. ఇటీవల రాకెట్ ఇంజన్‌లు ఆయిల్ లీకై, ప్రయోగాన్ని ఆపాల్సి వస్తుంది... ఇంజన్‌లలో ఆయిల్‌కు బదులు ప్రత్యామ్నాయం లేకుండా పోయింది. ఇప్పుడు కూడా అదే పరిస్థితి వస్తుందేమోనని భయంగా వుంది... అందుకే ఇంకా ఇంజన్‌లకు ఆయిల్ నింపలేదని చెప్పాడు. అంతా విన్న వివేకా... మీ రాకెట్ ఇంజన్‌లను ఓ గంటపాటు నాకు అప్పగించండి... మీ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అభయమిచ్చాడు. షార్ శాస్త్రవేత్తలంతా అందుకు ఓకే అన్నారు. దాంతో వివేకాను తీసుకుని శాస్త్రవేత్తలు లాంచ్‌ప్యాడ్ వద్దకెళ్లారు. అక్కడ రాకెట్‌ను వివేకా, అతని వెంట వచ్చిన మనుషులకు అప్పగించారు. శాస్త్రవేత్తలు వెంటనే జీరోపాయింట్‌కు వచ్చారు. వివేకాతో పాటు భానుశ్రీ, ఆనం విజయకుమార్‌రెడ్డి, చాట్ల నరసింహారావు, సన్నపరెడ్డి పెంచలరెడ్డి, పిండి సురేష్‌లు ఓ గంటపాటు రాకెట్ వద్ద పని చేసారు. తర్వాత వీళ్ల కూడా జీరో పాయింట్ వద్దకు చేరుకున్నారు.

ఇక ధైర్యంగా రాకెట్ వదులుకోండని వివేకా చెప్పాడు. సరిగ్గా మధ్యాహ్నం 2.38గంటలకు రాకెట్‌ను ఆన్‌చేసారు. నిప్పులు చిమ్ముకుంటూ రాకెట్ నింగికేసి దూసుకుపో సాగింది. రాకెట్ గమనాన్ని కంప్యూటర్ స్క్రీన్‌లపై చూస్తున్న శాస్త్రవేత్తలు నోరెళ్లబెట్టారు. కారణం రాకెట్ డబుల్‌స్పీడ్‌తో పోతుంది. ఆ స్పీడ్‌తో అంగారక గ్రహం కక్ష్యలోకి పోవాల్సిన రాకెట్ దానిని దాటి సూర్యుడి కక్ష్యలోకి పయనించసాగింది... ఇది చూసి ఆశ్చర్యపోయిన రాధాకృష్ణన్ వివేకాతో... రాకెట్ ఇంజన్‌లలో మీరేం నింపార్సార్ అని అడిగాడు. దానికి వివేకా... నాలుగు ఇంజన్‌ల నిండా ఉల్లిపాయలు నింపాం సార్... అని చెప్పాడు.

★★★★★

## యూత్ ఫెస్టివల్ ప్రమోషనల్ సాంగ్ ఆవిష్కరణ




నెల్లూరు టౌనుహాలులో ఈనెల 4న ఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో యూత్ ఫెస్టివల్ నెల్లూరు-2013 ప్రమోషనల్ సాంగ్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. నెల్లూరీయులైన సినీ దర్శకులు కె.వి.రమణ దీనిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత అళహరి సాయితేజ మాట్లాడుతూ జిల్లాలోని యువతలోని నైపుణ్యాన్ని వెలికితీసే ప్రయత్నమే యూత్‌ఫెస్టివల్, నెల్లూరు-2013 అని వివరించారు. ప్రమోషనల్ సాంగ్‌ను రచించిన కె.మురళీమోహన్‌రాజును అభినందించారు.


కార్యక్రమంలో ప్రైవేట్ ఐటిఐ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు వొమ్మిన నాగసతీష్, సత్యంజీ రియల్ ఎస్టేట్స్ అధినేత సత్యంజీ అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ జాయింట్ కన్వీనర్ భవాని నాగేంద్రప్రసాద్, ఆచార్య ఆదిత్య, యస్‌విఆర్ స్కూలు కరస్పాండెంట్ అందె శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## 10న శ్రీనివాస కల్యాణం

నెల్లూరు దర్గామిట్టలోని టిటిడి కల్యాణ మండపంలో ఈనెల 10న శ్రవణా నక్షత్రం సందర్భంగా శ్రీనివాస కల్యాణం జరుగనుంది. ఈ కల్యాణానికి ఉభయకర్తలుగా వంజువాకం ధనుంజయ, చంద్రసేన దంపతులు వ్యవహరించనున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూధర్మ ప్రచార పరిషత్, టిటిడి ధార్మిక సలహా మండలి సంయుక్త నిర్వహణలో జరిగే ఈ కల్యాణం రోజున అన్నమయ్య గీతాలాపన, శ్రీరంగనాథస్వామి కోలాట భజన మండలి వారి కోలాటములు వుంటాయి.

# ఆరనీకుమా... యీ దీపం... కార్తీక దీపం...

## భక్తులతో పోటెత్తిన శైవక్షేత్రాలు



కార్తీక మాసం పూజలు సోమవారం నుండి వైభవంగా ప్రారంభమయ్యాయి. శివునికి అత్యంత ప్రీతికరమైనది కార్తీక మాసం. కార్తీకమాసం నెల రోజులంతా పర్వదినాలే.. తొలిరోజు శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి విశేషపూజలు నిర్వహించారు. నెల్లూరు జిల్లాలోని శివాలయాలు శివనామస్మరణలతో మార్మోగాయి. వేదపండితులు ప్రత్యేక పూజలు చేసి దేవునికి నైవేద్యం సమర్పించారు. దీపావళి పర్వదినం తర్వాతరోజే పరమేశ్వరునికి ప్రీతికరమైన సోమవారం రావడంతో శివాలయాల్లో భక్తుల సందడి నెలకొంది. నగరంలోని మూలాపేట శ్రీ భువనేశ్వరీ సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక ఆకాశదీపం కార్యక్రమం వైభవంగా జరిగింది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకనందరెడ్డి నగర ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి ఈ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆనం వివేకానందరెడ్డి ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి ధ్వజస్తంభం వద్ద ఆకాశ దీపాన్ని వెలిగించి పూజా మహోత్సవాన్ని ప్రారంభించారు.

ఈ మహోత్సవంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి మాజీ ఛైర్మన్ వెంకటరెడ్డి, ఇన్‌ఛార్జ్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు చాట్ల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూలస్థానేశ్వరస్వామికి వివిధ పండ్లు కూరగాయలచే నిర్వహించిన ప్రత్యేక అలంకారం అలరించింది. కేధారేశ్వరస్వామి లింగాహారం అలంకారం కనువిందు చేసింది. భక్తులతో దేవస్థానం కిటకిటలాడింది. దర్గామిట్టలోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలోని సుందరేశ్వర స్వామి ఆలయం, వహాబ్‌పేటలోని శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం, నవాబుపేట శ్రీభ్రమరాంభ సమేత మల్లేశ్వర స్వామి ఆలయం, ఇరుకళల పరమేశ్వరి ఆలయం, సంతపేట కంసాలివీధిలోని శ్రీభ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి ఆలయం, ఉస్మాన్‌సాహెబ్‌పేటలోని శ్రీఅన్నపూర్ణ సమేత శ్రీకాశీవిశ్వనాథస్వామి ఆలయం, అయ్యప్ప గుడిలోని శివాలయం తదితర శైవక్షేత్రాల్లో సోమవారం రాత్రి కార్తీక ప్రత్యేకపూజలు నిర్వహించారు.

భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## పోస్టుకార్డు కథలపోటీ

ప్రముఖ కథారచయిత, నెల్లూరీయులు పోట్లూరు సుబ్రహ్మణ్యం తండ్రి పోట్లూరు వెంకయ్య వర్ధంతి సందర్భంగా కథల పోటీని నిర్వహిస్తున్నట్లు, సామాజిక స్పృహతో రచించిన కథలను పోస్టు కార్డుపై రాసి పోటీకి పంపమని పోట్లూరు సుబ్రహ్మణ్యం కోరుతున్నారు. కథ చివర హామీపత్రం రాసి పంపాలని కోరారు. కథలను పోట్లూరు సుబ్రహ్మణ్యం, పోస్టుబాక్స్ నెం.47, ఆచారివీధి, నెల్లూరు-4 చిరునామాకు ఈనెల 25లోగా చేరేలా పంపమన్నారు.

PDF Compressor Free Version



## మేషం

అశ్వని, భరణి, కృత్తిక 1 పాదము

ఆర్థిక పరిస్థితి సమతుల్యంలో ఉండదు. కొన్ని అనవసర ఖర్చులు తగ్గించుకొంటారు. వృత్తి వ్యాపారము లందు అభివృద్ధి, విస్తరణ అవకాశాలు బాగుంటాయి. చేపట్టిన పనులకు ఇబ్బందులు కలిగినా అధిగమించి సానుకూలంచేసుకొంటారు. ఉద్యోగ నిర్వహణలో సామర్థ్యం గుర్తింపు బాగుంటాయి. సోదరవర్గంతో సన్నిహితంగా ఉండటం, సమస్యలను పరిష్కరించుకొనడం జరుగుతుంది.

## వృషభం

కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర్ష1, 2పాదాలు

వృత్తి ఉపాధి కార్యములందు అభివృద్ధి ప్రోత్సాహం బాగుంటుంది. ఆదాయం పెరుగుతుంది. మంచి వ్యాపార అవకాశాలు దొరుకుతాయి. బంధుమిత్రులను కలుసు కొనడం ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. శుభకార్యాలలో పాల్గొంటారు. దూరప్రయాణాలుండ గలవు. స్థిరాస్తుల క్రయవిక్రయాలను ఖరారు చేస్తారు. దైవకార్యములందు పాల్గొంటారు.

## మిథునం

మృగశిర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

ఆర్థికంగా బాగుంటుంది. వృత్తిపరంగా, వ్యాపార పరంగా అభివృద్ధి అవకాశాలు దొరుకుతాయి. ఆదాయం పెరుగుతుంది. దైవ సామాజిక సేవలందు చురుకుగా పాల్గొంటారు. అసోసియేషన్ బాధ్యతలు లభించగలవు. స్థలాలు ఇండ్లు విలువైన వస్తువులు లావాదేవీలు జరుపు తారు. బిడ్డల విద్యాఉద్యోగ వివాహ విషయాలపై దృష్టి పెట్టి ప్రయత్నిస్తారు. ఆరోగ్యం బాగుంటుంది.

## కర్కాటకం

పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి బాగుండి ఆదాయం పెరుగుతుంది. అయితే మంచి ఖర్చు కూడా ఒకటి ఉంటుంది. శుభకార్యాలలో పాల్గొనడం బంధుమిత్రులను కలుసుకొనడం జరుగుతుంది. పనులు జరుపుకొనడానికి సామరస్యంగా మెలగడం మంచిది. స్థిరాస్తుల క్రయవిక్ర యాలుంటాయి. గృహ వస్తు వాహన రిపేర్ల ఖర్చులుం టాయి. శుక్ర ఆదివారముల మధ్య ఆరోగ్యం కూడా సరిగాఉండదు.

## సింహం

మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

అనుకున్న పనులు సులభంగా నెరవేరగలవు. దైవకార్యాలు, సామాజిక కార్యాలలో, శుభకార్యాలలో ప్రముఖ భూమిక వహిస్తారు. తీసుకొనే నిర్ణయాలు సత్ఫలితాలనిస్తాయి. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉండి ఆదాయం పెరుగుతుంది. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీపైగల అభియోగాలు విమ ర్శలు తొలగిపోతాయి.

## కన్య

ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

ఆర్థికంగా బాగుండినా, అదనపు ఖర్చులను నిలువ రించలేరు. శుభకార్యాల ఖర్చులు, ప్రయాణాల ఖర్చు లుంటాయి. వ్యాపారరంగంలో కొత్త ఆలోచనలతో ప్రణాళికలను తయారుచేస్తారు. సంఘంలోను, యూనియన్‌లలోను మంచి గుర్తింపు గౌరవాలుంటాయి. ఉద్యోగులు అధికారులతోను పబ్లిక్‌తోను జాగ్రత్తగా మెల గండి. ఉద్యోగార్థులకు ఇంటర్వ్యూ అవకాశాలురాగలవు.

# రాశి - మీ వాసి

బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు
బాలాజీనగర్, నెల్లూరు

తేది. 08.11.2013 నుండి
తేది. 14.11.2013 వరకు

ఈ వారం మేషంలో కేతువు మిథునంలో గురువు సింహంలో కుజుడు, తులలో రవిశనిబుధ రాహువులు, ధనుస్సులో శుక్రుడు, ధనుర్మకర కుంభమీనరాశులలో చంద్రుడు సంచరిస్తారు.

### పంచాంగము: ముహూర్తములు

తేది 8 శుక్రవారము రాత్రి గంట 8.30 నుండి 10.30లోగా మిథునలగ్నము గృహప్రవేశము.

తేది 14 గురువారము ఉదయంగంట 8.50 నుండి 11లోగా ధనుర్లగ్నము వివాహ, గర్భాదాన, ఉపనయనాదులు రాత్రి గంట 8 నుండి 10లోగా వివాహాలు

### కార్తీక మాస శుక్ల పక్ష తిథులు

| | | | |
|---|---|---|---|
| తేది. 08 | శుక్ర | పంచమి | ఉ॥గం. 8.48వ॥ |
| తేది. 09 | శని | షష్ఠి | ఉ॥గం.6.24వ॥ |
| | పిదప | సప్తమి | రా॥గం. 4.00వ॥ |
| తేది. 10 | ఆది | అష్టమి | రా॥గం.1.47వ॥ |
| తేది. 11 | సోమ | నవమి | రా॥గం. 11.42వ॥ |
| తేది. 12 | మంగళ | దశమి | రా॥గం.9.58వ॥ |
| తేది. 13 | బుధ | ఏకాదశి | రా॥గం.8.32వ॥ |
| తేది. 14 | గురు | ద్వాదశి | రా॥గం.7.34వ॥ |

## తుల

చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

వ్యాపారవర్గాల వారు అభివృద్ధి పథకాలు ప్రణాళి కలలో నిమగ్నము అగుదురు. వృత్తి వ్యాపారాలలో ఆదాయము బాగుంటుంది. అయినా అదనపు ఖర్చులు తప్పవు. శుభకార్యాలలో పాల్గొంటారు. ప్రయాణాలుం టాయి. కుటుంబసభ్యులతో అనుకూలత తక్కువ, పట్టు దల, కోపం, టెన్షన్ వదిలిపెట్టి సామర్థ్యంగా మెలగండి. అనుకున్న పనులు మీ ఆలోచనకు తగ్గట్లు జరగవు.

## వృశ్చికం

విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

వ్యాపార విస్తరణకు డబ్బు పెట్టుబడులు, భాగస్వామ్య వ్యాపారాలకు తొందరపడకండి. వృత్తిపరంగా బాగుండి ఆదాయం స్వల్పంగా పెరుగుతుంది. వ్యాపారాలలో పోటీవల్ల అవకాశాలు చేజారవచ్చును. ఈ వారం ఖర్చులు పెరుగుతాయి. గృహ వస్తువాహన రిపేర్లుంటాయి. కోర్టు కేసులు, రావలసిన బాకీలు వాయిదాపడగలవు. పనుల సానుకూలతకు శ్రమ ఎక్కువ తీసుకొనవలసి ఉంటుంది.

## ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

మీ పనులు ఇచ్చే సలహాల వల్ల గౌరవ ప్రతిష్ఠలు వృద్ధి పొందుతారు. వాణిజ్యపరంగా మంచి అవకాశాలు రావడం ఆదాయం పెరగడం ఉంటుంది. క్రొత్త పెట్టు బడులు, పథకాలపై దృష్టిపెడతారు. వృత్తి వ్యాపారాలలో పురోగతి బాగుండి ఆదాయం పెరుగుతుంది. శుభకార్య నిర్ణయాలు జరుగుతాయి. క్రొత్త పరిచయాలు జరుగు తాయి. బంధుమిత్రులకు సహకారము సహాయము అందిస్తారు.

## మకరం

ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ట 1, 2 పాదాలు

సన్నిహితులు సరైన సలహాలివ్వక తప్పుదారి పట్టించే అవకాశమున్నది వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి ఉండి ఆదాయం పెరుగుతుంది. శుభకార్యాలలో పాల్గొం టారు. ఈవారం ఎక్కువగా అదనపు ఖర్చులుంటాయి. రావలసిన బాకీలు వాయిదాపడతాయి. ప్రభుత్వ కార్యాల యాలలో అనుమతులు ఆలస్యంకాగలవు. కుటుంబ సభ్యులకు ముఖ్యంగా స్త్రీలకు అనారోగ్య బాధలుంటాయి.

## కుంభం

ధనిష్ట 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

అనుకున్న పనులు సక్రమంగా జరగడము, శ్రమకు సామర్థ్యానికి గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక వ్యవహా రాలను పరిష్కరించుకొంటారు. దైవ, సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. కొద్ది మందితో బేధాలున్నా సర్దుకొనిపోండి. కుటుంబసౌఖ్యం బాగుంటుంది. శుభ కార్యాల తేదీలు నిర్ణయంకావడం జరుగుతుంది. మిమ్మల్ని వ్యతిరేకించినవారే దగ్గరౌతారు.

## మీనం

పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

ఏ పనైనా తొందరపాటు లేకుండా మెలకువతో నడవండి. యాజమాన్యాలకు పనివాళ్లతో సమస్య లుండగలవు. వ్యాపారవర్గాలకు ఇబ్బందులు అవకాశాలు తప్పిపోవడం, ఆదాయం తగ్గడముంటుంది. అవస రాలకు కొద్దిపాటి ఋణాలు చేయవలసి రావచ్చును. అయితే అనుకోని అవకాశాలు దొరకడం ఖర్చులను ప్రణాళికాబద్ధంగా పెట్టడం జరుగుతుంది.

### సమాచారచట్టం...

# సామాన్యులకు చుట్టం

చట్టానికి ఎవరూ అతీతులుకారు. చట్టం దృష్టిలో అందరూ సమానమే. చట్టం తన పని తాను చేసుకుపోతుంది. మిగతా చట్టాలెలా వున్నా సమాచార హక్కుచట్టానికి మాత్రం ప్రత్యేకతవుంది. ఓ ప్రజాప్రతినిధికి లభించే సమాచారాన్ని ప్రతి పౌరుడు పొందగలిగే అవకాశం కల్పించిందీ చట్టం. సామాజిక కార్యకర్తలు, ఉద్యమకారులు ఈ చట్టాన్ని సాధించి సామాన్యులకు మహోపకారాన్ని చేశారు. అంతేకాదు అక్రమార్కుల పాలిట తుపాకి గుండు ఈ సమాచార హక్కుచట్టం.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఆరున్నర దశాబ్దాల తర్వాత యంత్రాంగాన్ని ప్రశ్నించే హక్కు సమాచార హక్కు చట్టం-2005 ద్వారా దేశపౌరులందరికి లభించింది. చట్టంలోని 8(1) జె నిబంధన ప్రకారం ఒక పార్లమెంటు సభ్యునికి ప్రభుత్వాధికారులు ఇవ్వాల్సిన సమాచారం ఒక సాధారణ పౌరునికి ఇవ్వాలి. ప్రభుత్వ ఖజానా నుంచి ఖర్చు చేసే ప్రతి రూపాయికి లెక్కలు చెప్పాలి. రూపాయి రాకపోకలకు సంబంధించిన లెక్కలను తెలుసుకునే హక్కు ప్రజలందరికి ఉంది. పౌరులడిగే మిగిలిన ఏ సమాచారమైనా నిర్ణీత గడువులోగా ప్రభుత్వ శాఖలు ఇచ్చి తీరాల్సిందేనని చట్టం చెబుతోంది.

**చట్టం తెచ్చిన మార్పులు..**

మనదేశంలో సమాచార హక్కుచట్టం విప్లవాత్మకమైన మార్పుల్ని తెచ్చింది. ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది వ్యవహారశైలినే మార్చేస్తుంది. ఒక్కో దరఖాస్తు ఆయా శాఖల అవినీతిని ఎండగడుతోంది. కొన్ని దరఖాస్తులయితే వ్యవస్థ మూలాలను కుదిపేస్తున్నాయి. ఈ విషయంలో అధికారి, బంట్రోతు అనే స్థాయీ భేదం ఏ మాత్రంలేదు. అక్రమార్కుల అందరిలో అదే దిగులు పైకి మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. చట్టంలోని 4(1) (బి) నిబంధన ప్రకారం ఆయా కార్యాలయాల్లో సంబంధిత సిబ్బంది పేర్లు, హోదాలు, విధులు, నిధులు, రికార్డులు, లబ్ధిదారుల జాబితాలు వగైరా 16అంశాలతో కూడిన సమాచారాన్ని తెలియజేయాల్సి వుంది. సెక్షన్ 4(4) ప్రకారం స్థానిక అధికార భాష తెలుగులో సమాచారాన్ని ఉంచాలనేది చట్టం ఉద్దేశ్యం. నేటికి అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఈ సూత్రాన్ని పాటించడం లేదు.

ఎప్పటికప్పుడు చోటుచేసుకునే మార్పులను అందులో చేర్చాలి. ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలోను సహాయ పౌరసమాచార అధికారి, పౌరసమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు వారి ఫోన్ నెంబర్లు ప్రజలకు కనిపించే విధంగా బోర్డు మీద స్పష్టంగా రాసివుంచాలి. కాని ఇప్పటికీ ఈ విషయంలో చాలాచోట్ల ప్రభుత్వ కార్యాలయాలు విఫలమౌతూనే ఉన్నాయి.

ప్రభుత్వ యంత్రాంగాలు ముందుగా చట్టాలను గౌరవించడం నేర్చుకోవాలి. అప్పుడే వారికి ప్రజా గౌరవం లభిస్తుంది. ఈ పరస్పర గౌరవమే భారతదేశం శక్తివంతమైన ప్రజాస్వామ్యంగా అవతరించేందుకు నాంది.

# నేత్ర పర్వంగా శ్రీవారి రథోత్సవం

నెల్లూరు జిల్లా పెంచలకోనలో వెలసియున్న పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో దీపావళిని పురస్కరించుకుని ఆదివారం రథోత్సవం నేత్ర పర్వంగా సాగింది. మూల విరాట్టుకు ఉదయం 5 గంటలకు సుప్రభాతం, 6 గంటలకు పాలు, తేనె, పెరుగు, నెయ్యి, చందనం, పసుపు, కుంకుమ, కొబ్బరినీరు, తులసిమాల వివిధ పళ్లరసాలతో స్నపన తిరుమంజనం నిర్వ హించారు. స్వామి అలంకార మండపంలో లక్ష్మీ నరశింహస్వామి, ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మి దేవతల ఉత్సవ విగ్రహాలను శ్రీకృష్ణుడు, రుక్మిణీదేవి, సత్యభామగా విశేషపుష్పాలు, ఆభరణాలతో శోభాయమానంగా అలంకరించి రథంపై కొలువుతీర్చారు. కోన మాడవీధుల్లో క్షేత్రోత్సవంగా గరుత్మంతుని విగ్రహం వద్దకు తీసుకువచ్చారు. అక్కడ ఏర్పాటు చేసిన నరకాసురుని బొమ్మను స్వామి వారు విల్లుతో దహనంచేశారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్



నెల్లూరు కొత్తహాలు సమీపంలోని శ్రీ సాయి రాగాంజలి ఆర్కెస్ట్రా కార్యా లయంలో అక్టోబరు 31న కేతా అంకులు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 139వ జయంతి సభ జరిగింది. ట్రస్ట్ నిర్వాహకులు కేతా సుబ్బారావు నేతృత్వంలో జరిగిన సభకు అక్షరకవి వరదా శ్రీనివాసులు అధ్యక్షత వహించగా ఇంజనీర్ టి.సుధాకర్, వై.రవిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరదా శ్రీనివాసులు మాట్లాడుతూ 1875, అక్టోబర్ 31న జన్మించిన పటేల్ కేంద్ర హోంశాఖ మంత్రిగా పనిచేస్తూ 562 సంస్థానాలతో పాటు హైదరాబాద్‌ను భారతదేశంలో విలీనం చేయడంలో కీలకపాత్ర పోషించారని అందుకే ఆయనను ఉక్కు మనిషి బిరుదుతో సత్కరించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గాయకులు పద్మనాభం, సుధాకర్, విరుగు సుబ్రహ్మణ్యం దేశభక్తి గీతాలు ఆలపించారు.

# 17న విశాలాక్షి వృద్ధాశ్రమం ప్రారంభం

వెంకటాచలం మండలం గొలగమూడిలో కోసూరు రత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో నిర్మించిన విశాలాక్షి వృద్ధుల ఆశ్రమాన్ని ఈ నెల 17వ తేదీ ఉదయం 9గంటలకు ప్రారంభిస్తున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు కోసూరు రత్నం తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.చంద్రకుమార్, ఆదాయపన్నుశాఖ డిప్యూటీ కమీషనర్ జీవన్‌లాల్ గాడియా, మాజీ జడ్పీఛైర్మెన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి, శాంతి జ్యూయలర్స్ అధినేత శాంతిలాల్ జైన్ ముఖ్యఅతిథులుగా అలాగే జిల్లాకలెక్టర్ ఎన్.శ్రీకాంత్, సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఎస్పీ పి.వి.యస్.రామకృష్ణ, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, సినీదర్శకులు కోడి రామ కృష్ణ, ప్రముఖదాతలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పూండ్ల వెంకురెడ్డి, అల్లూరు ఆదినారాయణరెడ్డి, సినీనటులు తనికెళ్లభరణిలు ప్రత్యేక అతిథులుగా పాల్గొంటున్నారు.

### ఆర్టీసీలో అయ్యప్ప భక్తులకు

# ప్రత్యేక టికెట్ కౌంటర్

నెల్లూరు నగరంలోని ప్రధాన ఆర్టీసీ బస్టాండ్‌లో అయ్యప్ప భక్తుల కోసం ప్రత్యేక టికెట్ కౌంటర్‌ను ఇటీవల ఆర్టీసీ బస్టాండ్‌లో అధికారులు ప్రారం భించారు. తొలుత అయ్యప్పస్వామి చిత్ర పటానికి నెల్లూరు అయ్యప్పగుడి పూజారులు పూజలు నిర్వ హించారు. అనంతరం నెల్లూరు జోన్ ఈడి సూర్య చంద్రరావు, ఆర్ఎం రవికుమార్, డిప్యూటీ సిటిఎం చంద్రశేఖర్ టెంకాయలు కొట్టి కౌంటర్‌ను ప్రారంభిం చారు అనంతరం అయ్యప్ప భక్తులతో ఆర్టీసీ అందించే సేవలను గురించి వివరించే కరపత్రాన్ని ఆర్టీసీ ఈడి విడుదల చేసారు.

ఈ కార్యక్రమంలో నెల్లూరు 1,2 డిపో మేనేజర్లు సుబ్రహ్మణ్యం షమీమ్, సిబి వీరాస్వామి, టీఆర్‌టి సుబ్బారావు, ఎన్ఎస్ చౌదరి పాల్గొన్నారు.

PDF Compressor Free Version



# కళ్యాణ వైభోగం...!



హైదరాబాద్ వాస్తవ్యులు గునపాటి ప్రభాకర్‌రెడ్డి - లావణ్యల కుమారుడు సురేంద్రనాథ్‌రెడ్డి - సుమల కళ్యాణం అక్టోబర్ 24వ తేదీ బుచ్చిరెడ్డిపాళెంలోని లైలా కళ్యాణ మండపంలో వైభవంగా జరిగింది. మాజీశాసనసభ్యులు జె.కె.రెడ్డి దంపతులు, జె.శివనారాయణరెడ్డి దంపతులు మరియు జె.యస్.రెడ్డిలు హాజరై వధూవరులను దీవించారు. కొత్త దంపతులకు 'లాయర్' శుభాకాంక్షలు.

# ప్రజలకు ఇబ్బందులే లేకుండా చేస్తున్నాం

## గూడూరు టూటౌన్ ఎ.ఇ. ప్రసాద్

గూడూరు టూటౌన్ పరిధిలో ప్రజల విజ్ఞప్తుల మేరకు వారి సమస్యలను మరియు ఇబ్బందులను స్పందించి నాణ్యతమైన కరెంటు ఇవ్వడంలో తన వంతుకృషి చేస్తున్నట్లు గూడూరు టూటౌన్ ఎ.ఇ.ఎపి ఎస్పీడిసిఎల్ అచ్చిలి గుంట ప్రసాద్ "లాయర్"కు తెలిపారు. ఆయన సోమవారంనాడు 'లాయర్'తో మాట్లాడుతూ తాను గూడూరు టూటౌన్ ఎ.ఇగా వచ్చి గత 2సంవత్సరాల 6 నెలలయిందని, ఇప్పటి వరకు ప్రజలకు కరెంటుకు సంబంధించి సమస్యలు వచ్చినప్పుడల్లా తన సిబ్బందితో వెంటనే ఆ సమస్య ఏమిటని చూసి వెంటనే పరిష్కరించానని అన్నారు. గత కొద్దిరోజుల నుండి పడుతున్న వర్షాల కారణంగా కరెంటు తీగల మీద చెట్లుపడి వుండడాన్ని గమనించి వెంటనే వారి లైన్‌మెన్లు అయిన ఎతిరాజులు, భాస్కర్, వెంకటరమణయ్యలతో కలసి తొలగించి ప్రజలకు కరెంటు అంతరాయం లేకుండా చేస్తున్నట్లు తెలిపారు. కరెంటు జేఏసీ పిలుపు మేరకు సమైక్యాంధ్ర ఉద్యమంలో కరెంటు డిపార్టుమెంటు సమ్మెలో కూడా టూటౌన్ ప్రజలకు వారి సిబ్బందితో కలసి ప్రజలకు కరెంటు అంతరాయం లేకుండా చేసారని టూటౌన్ ప్రజలు అన్నారు. గూడూరులో టూటౌన్ ఎ.ఇ లాంటి అధికారులను అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ఎపి ఎస్పీడిసిఎల్ ఎ.ఇ ప్రసాద్ పర్యవేక్షణలో వారి సిబ్బంది



# గూడూరు డివిజన్ వార్తలు

## కండలేరు నీటిపథకంపై... విజిలెన్స్ విచారణ జరపాలి

### - వైకాపా డిమాండ్



డి.ఇతో మాట్లాడుతున్న ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, వైకాపా నాయకులు

గూడూరు పట్టణంలో నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఎల్లసిరి గోపాలరెడ్డి మున్సిపల్ డి.ఇ సీతారామారావును సోమవారం నాడు కోరారు. 64.15కోట్లతో కండలేరు నీటి పథకం దివంగతనేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఏర్పాటుచేస్తే కాంట్రాక్టరు నాసిరకం పైపులు వేయడంతో పట్టణంలో పలుప్రాంతాల్లో పైపులు పగిలిపోయాయని వారు ఆరోపించారు. ఈ పథకంపై వెంటనే విజిలెన్స్ విచారణ చేపట్టాలని వారు కోరారు. లేని పక్షంలో త్వరలో దీని అవినీతి విషయంలో తీవ్రస్థాయిలో పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ వైకాపా అధ్యక్షుడు నాశిననాగులు, మాజీ కౌన్సిలర్లు ఎంబేటి చంద్రయ్య, పరుచూరు సుబ్రహ్మణ్యం, బొమ్మిడి శ్రీనివాసులు, దాసరి వెంకటేశ్వర్లు, షేక్ హుమయూన్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో లయన్స్‌క్లబ్



వృద్ధులకు ఫలసరుకులు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

పేదలకు అండగా గూడూరు లయన్స్ క్లబ్ వలుసేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని డాక్టర్ సిఆర్ రెడ్డి అన్నారు. గూడూరులోని పూలతోట గిరిజనకాలనీ ప్రాంతంలో ఉన్న సరస్వతీ శిశుమందిరంలో సోమవారం లయన్స్‌క్లబ్ వారు కుట్టుమిషన్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద మహిళ ఇక్కడకు వచ్చి ఉచితంగా కుట్టుపని నేర్చుకోవచ్చని తెలిపారు. అనంతరం పేదలకు ఫలసరుకులు అందజేశారు. ఈ కార్యక్రమం శేక్‌ఫారస్‌యల్ వాలాజీ హుండియాజైన్ నాలుగో వర్ధంతి సందర్భంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జక్కంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సభ్యులు మాజీ ఎంపిపి మల్లు విజయకుమార్‌రెడ్డి, శ్రావణప్రసాద్, షేక్ రియాజ్ అహ్మద్, చంద్రశేఖర్, మదనంపేటి రమణయ్య, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి - మైత్రేయ

గూడూరు మండలంలోని పలుగ్రామాల్లో ఉన్న సమస్యలను అన్ని శాఖాధికారులు సమన్వయంతో పరిష్కరించాలని తహశీల్దార్ మైత్రేయ తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజావిజ్ఞప్తుల దినం సందర్భంగా వచ్చిన అర్జీలపై వివిధ శాఖాధికారులతో సమీక్షించారు. గాంధీనగర్ ప్రాంతంలో గృహనిర్మాణ శాఖకు భవన నిర్మాణానికి స్థలాన్ని సర్వే చేయాలని సర్వేయర్‌ను ఆదేశించారు. పలువురు పాసుపుస్తకములు, భూసమస్యలు తదితర విషయములపై అర్జీలు సమర్పించారు.






నివాళి

దానగుణ సంపన్నుడికి జన్మనిచ్చిన మానవతామూర్తి

శ్రీమతి వేమిరెడ్డి శ్యామలమ్మ గారి

మృతికి చింతిస్తూ...

కన్నతల్లిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో వున్న

సేవాతత్పరులు

శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారికి

మనోస్థైర్యం కలిగించాలని ప్రార్థిస్తూ...

పి.విష్ణువర్ధన్‌రెడ్డి

PDF Compressor Free Version





# వర్షాలకే కాదు... రోగాలకు కూడా సీజన్!

నెల్లూరులో ప్రతి ఏటా రంగడి తిరునాల వస్తుంది... బారాషహీద్ దర్గా రొట్టెలపండుగా వస్తుంది... అలాగే ఆనవాయితీగా ప్రతిఏడాది డెంగీ, చికున్‌గున్యా, అతిసార వంటి రోగాలు నెల్లూరును పలుకరిస్తుంటాయి. ఆసుపత్రులు, ల్యాబ్‌లు రోగులతో కిటకిటలాడుతుంటాయి.

నగరంలో అంటురోగాలు ప్రబలడానికి ఇది సీజన్. అక్టోబర్, నవంబర్ నెలల్లో నెల్లూరుకు వర్షాల సీజన్. భారీవర్షాలు కురవడం, డ్రైనేజీ పొంగడం, మంచినీటి పైప్‌లైన్లు లీకై నీళ్ల కలుషితం కావడం, మురుగు పేరుకుపోయి ముదురుదోమలు వ్యాప్తి చెందడం, తద్వారా డెంగీ, చికున్‌గున్యా, అతిసార, మలేరియా వంటి రోగాలు ప్రబలడం పరిపాటైపోయింది. డ్రైనేజీ అస్తవ్యస్థంగా ఉండడం, పారిశుద్ధ్య లోపంతో ప్రధానంగా రోగాలు ప్రబలుతుంటాయి.

ఈ మధ్యకాలంలో నగరపాలన పడకేసింది. పాలకవర్గం లేకపోవడంతో అధికారులపై అజమాయిషీ కొరవడింది. దీంతో అధికారులు చేస్తేనే పని అన్నట్లుగా వుంది. నగరంలో పారిశుద్ధ్యపనులు చాలా అధ్వాన్నంగా వున్నాయి. రోడ్ల మీద చెత్తకుప్పలు పేరుకుపోతున్నాయి. ఇంతకుముందు ఏడాది కొకసారైనా జనావాసాల మధ్య తిరిగే పందులు, కుక్కలు, కోతులను సిబ్బంది పట్టి తీసుకెళ్లే వాళ్ళు. కాని ఇప్పుడు వాటి గురించి పట్టించుకునే నాథుడే లేడు. నగరంలోని చాలా ప్రాంతాల్లో జనావాసాల పక్కనే పందులు ఆవాసాలు వుంటున్నాయి. మనుషులు, పందులు కలిసి జీవిస్తున్నట్లుగా వుంటుంది పరిస్థితి. కోతులైతే బృందాలుగా ఏర్పడి ఇళ్లల్లోకి దూరుతున్నాయి.

ఇక దోమల బాధ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. నెల్లూరంటే ఇంతకుముందు గుర్తొచ్చేది రంగడి గుడి, పెన్నానది. కాని ఇప్పుడు వాటికన్నా ముందు గుర్తొచ్చేది ముదురుదోమలు. డెంగీ, చికున్‌గున్యా వంటి ప్రాణాంతక రోగాలు ఈ దోమలవల్లే వస్తున్నాయి. నగరంలో పారిశుద్ధ్య పనులు మందగించాయి. ఇది వర్షాలసీజన్. పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టకపోతే ప్రజలు జబ్బులబారిన పడాల్సి వస్తుంది.

# ఏసీబీ డీఎస్పీకి మహోన్నత సేవా పతకం

## సిఎం చేతుల మీదుగా పతకం బహుకరణ



నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, కడపజిల్లాల్లో అనేక మంది అక్రమార్కుల గుట్టురట్టుచేసి వారిని కటకటాలు వెనక్కి పంపిన ఘనత నెల్లూరు ఏసిబి డీఎస్పీ భాస్కర రావుకే దక్కింది. అవినీతి రాజ్యంలో ప్రజల రక్తాన్నిపీల్చే జల గలను, తిమింగలాలను నిశ్శబ్దంగా అణచివేస్తూ తన పని తాను చేసుకుపోతున్న ఏసిబి డీఎస్పీ భాస్కర రావు పనితనాన్ని రాష్ట్రప్రభుత్వం మెచ్చింది. ఏపి పోలీసు మహోన్నత సేవాపతకంతో సత్కరించింది. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ఈ పతకాన్ని అందుకున్నారు. ఒంగోలు పట్టణానికి చెందిన లక్ష్మయ్య రాములమ్మల ఐదుగురి సంతానంలో భాస్కరరావు రెండవ కుమారుడు. 1985బ్యాచ్‌కు చెందిన సబ్‌ఇన్‌స్పెక్టర్. 1998 నుంచి 2001 వరకు నెల్లూరులో సిఐగా పనిచేశారు. అతర్వాత శాంతిభద్రతల విభాగంలో గురజాల, గుంటూరు, గుంటూరు రూరల్, గుంటూరు స్పెషల్ బ్రాంచ్ సిఐగా పనిచేశారు. 2009లో డీఎస్పీగా పదోన్నతి లభించింది.

డీఎస్పీగా విజయనగరం, సత్తెనపల్లిలో పనిచేశారు. అక్కడ నుంచి ఏసీబీ డీఎస్పీగా 2012 జనవరిలో నెల్లూరుకు వచ్చారు. నెల్లూరు రేంజ్ ఏసిబి డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన భాస్కరరావు నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని అవినీతిపరుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తించారు. రెవెన్యూ, ట్రెజరీ, రిజిస్ట్రేషన్లు, కమర్షియల్ టాక్స్, మునిసిపాలిటీ, రవాణా, ఆర్‌అండ్‌బి, పోలీసు, అటవీ, వైద్యం, పరిశ్రమలు, గృహనిర్మాణం, పంచాయతీ తదితర శాఖల్లోని అవినీతి బొజ్జ చేపలు మొదలు పెద్దపెద్ద తిమింగలాలను పట్టుకుని వారి బండారాన్ని బయటపెట్టారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఇప్పటి వరకు 36ట్రాప్‌లు, 13ఆకస్మిక తనిఖీల కేసులు 7ఎక్సైజ్, ఆస్తుల అటాచ్‌మెంట్ ఇతర కేసులను నమోదుచేసారు. 45మంది అవినీతి అధికారులను, సిబ్బందిని జైలుకు పంపారు. తిరుపతి ఇన్‌చార్జి డీఎస్పీగా 13ట్రాప్‌లు, 12ఇతర కేసులు నమోదుచేసి 28మందిని అరెస్టుచేసి జైలుకు పంపారు. 28ఏళ్ళ సర్వీసులో భాస్కరరావు 10ఏళ్ళు ఏసిబి డీఎస్పీగా, అవినీతి నిరోధక శాఖలో సిఐగా, డీఎస్పీగా పనిచేయడం అరుదైన విషయం.

# గ్యాస్ ధరలు తగ్గాయి

- గృహ వినియోగదారులకు రూ.55/-లు
- వాణిజ్య వినియోగదారులకు రూ.101/-లు



అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు ఒక్కసారిగా తగ్గడంతో నాన్‌సబ్సిడి క్రింద వినియోగించే గ్యాస్ ధరలు తగ్గాయి. ఆధార్‌తో అనుసంధానమైన వినియోగదారులకు మాత్రమే ధరలు తగ్గింపు వర్తిస్తుంది. నాన్‌సబ్సిడి వినియోగదారులకు రూ.55/-లు, వాణిజ్య వినయోగదారులకు రూ.101/-లు ధర తగ్గింది. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ గత నెల రూ.1073/-లు ఉండింది. ఈనెల నుంచి రూ.1018/-లు. వాణిజ్య వినియోగానికి రూ.1810/-లు చెల్లించాల్సి వుంటుంది.

# 83వ జయంతి



జననం: 08-11-1930 మరణం: 18-01-1995



## కీ॥శే॥ తుంగా రాజగోపాలరెడ్డి గారు

వ్యవస్థాపకులు

లాయర్

తెలుగువారపత్రిక

PDF Compressor Free Version



# మాతృదేవోభవ



## శ్రీమతి వేమిరెడ్డి శ్యామలమ్మ

లేట్ శివకోటారెడ్డి గారి సతీమణి

నిర్యాణము : 01.11.2013 శుక్రవారము

పెద్దకర్మ : 09.11.2013 శనివారము

మమతానురాగాలను మాకు పంచి
మానవతా విలువలను మాలో పెంచిన
మా అమ్మ ఆత్మశాంతికై ప్రార్థిస్తూ...

కుమారుడు - కోడలు

**వేమిరెడ్డి కోటారెడ్డి - రమాదేవి**

కుమార్తె - అల్లుడు

**సి. శశికళ - సి. అశోక్‌రెడ్డి**

కుమారుడు

**వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**

మరియు

**కుటుంబసభ్యులు**

**పెద్దకర్మ**: వేమిరెడ్డి శివకోటారెడ్డి వీధి, రామమూర్తినగర్, నెల్లూరులోని మా స్వగృహమునందు జరుగును.

Edited, Published, Printed & owned by THUNGA SIVAPRABHATH REDDY, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at Roopa Graphics, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-THUNGA SIVAPRABHATH REDDY, Executive Editor-G.SREENIVASULU REDDY.